నంది పత్రిక

శనివారం 04 - 07 -2026

# ఎస్ఐఆర్ నిలిపేయండి.. సుప్రీంకోర్టుకు విపక్షాల వినతి

దేశ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని ఆరోపించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 23 మంది విపక్ష నేతలు ఈ లేఖపై సంతకం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజల అసలు తీర్పు ప్రతిబింబించడం లేదని ఆరోపించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల సూత్రాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రాజకీయ ఉద్దేశాలతో జరుగుతోందని విపక్షాలు ఆరోపించాయి. సరైన పత్రాలు లేని పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నాయి. లక్షలాది మంది నిజమైన ఓటర్లు జాబితాల నుంచి తొలగింపునకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 27 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారని లేఖలో పేర్కొన్నారు. 'లాజికల్ డిస్‌క్రిపెన్సీస్' పేరుతో ఈ తొలగింపులు జరిగాయని తెలిపారు. ఒక న్యాయ ట్రిబ్యునల్ పరిశీలించిన 1,777 కేసుల్లో 1,717 తొలగింపులు తప్పుగా జరిగాయని గుర్తించినట్లు వెల్లడించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కూడా ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని విపక్షాలు తెలిపాయి. అవసరమైతే బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి పరిశీలించాలని సూచించాయి. దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగాలని కోరాయి. సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను విపక్షాలపై రాజకీయ అస్త్రాలుగా ఉపయోగిస్తున్నారని ఆరోపించాయి. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా వ్యవస్థలను వినియోగిస్తున్నారని పేర్కొన్నాయి. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత సుప్రీంకోర్టుదేనని లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టును కోరారు.

## అమరావతి ఓ భారీ అవినీతి యజ్ఞం...

తీవ్రమైన ఆరోపణలతో ముందుకొచ్చారు. టీడీపీ 'అమరావతి' అంటుంటే, వైసీపీ 'మావిగన్' అనడం వంటి అర్థరహిత వాదనలను పక్కనపెట్టి, రాజధాని పేరుతో జరుగుతున్న భారీ అవినీతిపై దృష్టి సారించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అమరావతి నిర్మాణం పేరుతో సుమారు రూ.15,000 కోట్ల అవినీతికి పథకం రచించారని, ఈ అవినీతి యజ్ఞంపై పూర్తి ఆధారాలతో త్వరలోనే కోర్టును ఆశ్రయిస్తానని ఆయన సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

ఒక బాధ్యతగల పౌరుడిగా తన అభిప్రాయాలను పంచుకుంటున్నానంటూ విజయసాయి రెడ్డి పలు కీలక ప్రశ్నలను సంధించారు. "రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా ఇంకా రాజధాని ఎక్కడో తేల్చకుండా చర్చించడం అందరూ సిగ్గుపడాల్సిన విషయం కాదా? 2029 ఎన్నికల్లో కూడా రాజధాని ఎక్కడ ఉండాలో ప్రజలే నిర్ణయించాలా? ఈ రాజకీయ చదరంగానికి అన్ని పార్టీలు బాధ్యత వహించవద్దా?" అని ఆయన నిలదీశారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికను ఎందుకు పక్కనపెట్టారని ఆయన ప్రశ్నించారు. అమరావతి నిర్మాణంలో జరుగుతున్న అవినీతిని ఆయన వివరంగా ఆరోపించారు. "ప్రస్తుత ప్రభుత్వం రాజధాని నిర్మాణం కోసం రూ.50,000 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రతి నిర్మాణంలోనూ అంచనాలను భారీగా పెంచి చూపారు. ఇది 'దేవతల నగరం' అనే బ్రాండింగ్‌తో సాగుతున్న అతిపెద్ద అవినీతి పథకం. అధికారంలో ఉన్నవారు 25 నుంచి 30 శాతం వరకు కమీషన్లుగా దండుకుంటున్నారు. అంటే ఇది సుమారు రూ.15,000 కోట్ల లంచాల స్కామ్. అసలు అమరేశ్వర ఆలయం, బుద్ధుని విగ్రహం ఉన్న ప్రాంతానికి, ఇప్పుడు భవనాలు కడుతున్న ప్రాంతానికి 50 కిలోమీటర్ల దూరం ఉంది. ఆ అమరావతి పుణ్యక్షేత్రం అయితే, ఈ అమరావతి అవినీతి ప్రవహించే క్షేత్రం" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.మొదటి దశ భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికీ ప్లాట్లు కేటాయించకపోవడాన్ని ఎలా సమర్థించుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజధాని కోసం లక్ష ఎకరాలతో ఏం చేస్తారని నిలదీశారు. విభజన చట్టంలోనే వీజీటీఎం (విజయవాడ-గుంటూరు-తెనాలి-మంగళగిరి) అభివృద్ధి ప్రస్తావన ఉన్నప్పుడు, ఆ ప్రాంతమంతా రాజధాని భవనాలను విస్తరిస్తే నష్టమేమిటని ఆయన సూచించారు. వైసీపీ 'మావిగన్' అనడం వల్ల ప్రయోజనమేంటని, ఇప్పటికే పూర్తయిన నిర్మాణాల గతేంటని ఆయన ప్రశ్నించారు. రాజధాని నిర్మాణం అంటే పార్టీలు కమీషన్లు దండుకోవడం కాదని హితవు పలికారు. అమరావతి పేరుతో జరుగుతున్న ఈ అవినీతిపై ఎస్కలేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో, ప్రజాపక్షాన త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు.

## రండి అప్పలు సంగతి తేలుస్తా

తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు మరోమారు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అప్పు రూ.3,17,015 కోట్ల అని ఒకసారి, రూ.3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ.4, 26,499 కోట్లు అని ఒకసారి.. రూ.4,17, 496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ.8,21, 651 కోట్ల అప్పు ఉంది. నేను చెప్తున్న లెక్కలు తప్పు అయితే మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తాజాగా సవాల్ చేశారు. కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను కేటీఆర్, హరీశ్ ఎందుకు చెప్పడం లేదు. మిషన్ భగీరథ కోసం తెచ్చిన అప్పులు ప్రజలు కడతారా?' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అబద్దాలు చెప్పే వాడిని కాదని మంత్రి తెలిపారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకునే వాడినని తెలిపారు. రాజకీయాల నుంచి వ్యాపారంలోకి రాలేదని.. వ్యాపారం చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

## జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో మరో చారిత్రాత్మక అడుగు పడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేశామని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో విజయనగరంలో జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు పనులను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లి వద్ద 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్, 350 మెగావాట్ల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ ప్లాంట్ పనులకు ఇవాళ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం తెలిసిందే. దీనిపై లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నిలపాలన్న కూటమి ప్రజా ప్రభుత్వ ఉక్కు సంకల్పానికి ఈ స్టీల్ ప్లాంట్ నిదర్శనమని లోకేశ్ అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు..

చింతలపూడి నియమితులయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఈ నియామకాలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. ఈ ముగ్గురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఏడాది మే 4న జరిగిన సమావేశంలో ఆమోదించింది. అనంతరం నియామక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది. హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో ముందుగా సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పేర్లను ప్రతిపాదిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని కేంద్రానికి పంపిస్తుంది. అనంతరం కేంద్రం పరిశీలించి ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం తీసుకుంటుంది. అన్ని దశలు పూర్తైన తర్వాత రాష్ట్రపతి నియామక ఉత్తర్వులపై సంతకం చేస్తారు. అనంతరం కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది.

## అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్

అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్ తయారుచేసుకున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. అమరావతి రాష్ట్రానికి గుదిబండ.. కానుందని, స్కామ్‌లు చేయడానికే అమరావతి పెట్టారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అమరావతిలో పెట్టే నిధుల్లో 10 శాతం మావిగన్‌లో పెట్టినా ఎంతో అభివృద్ధి చేయొచ్చన్నారు. మావిగన్‌పై వైఎస్ జగన్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ప్రపంచస్థాయి రాజధాని అన్న చంద్రబాబు ఇప్పుడు మున్సిపాలిటీ అంటున్నారు. రాజధానికి ప్రభుత్వ భూమి ఉంటే మంచిదని వైఎస్ జగన్ అన్నారు. అమరావతి నేల రాజధానికి పనికిరాదని గతంలో చాలా మంది చెప్పారు. అమరావతి నేల కుంగిపోతుంది.. ఇది ప్రమాదకరం. అమరావతి పూర్తి చేయాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదు. వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నలకు టీడీపీ నేతలు ఎక్కడైనా సమాధానం ఇస్తున్నారా? అంటూ సజ్జల ప్రశ్నించారు.'మావిగన్‌లో తక్షణ అభివృద్ధికి అవకాశం ఉంది. అమరావతి అప్పుల భారాన్ని రాష్ట్రం మోయలేదు. రైతులు ఇచ్చిన భూముల్లో లే అవుట్‌లు కూడా అభివృద్ధి చేయడం లేదు. లే అవుట్‌లు అభివృద్ధి చేయలేకపోతే రైతుల పరిస్థితి ఏంటీ?. అమరావతి కోసం అప్పు తెచ్చిన రూ.47 వేల కోట్లతో మెడికల్ కాలేజీలు, మచిలీపట్నం పోర్టు, హంద్రీనీవా కాలువ పూర్తి చేయొచ్చు. పాఠశాలలు దేవాలయాలు మాదిరిగా ఉండాలి. ఇప్పుడు ఎలా ఉన్నాయి?. ఛత్తీస్‌గఢ్ నయా రాయ్‌పూర్‌లో ఎవరుంటున్నారు?. చదరపు అడుగుకు రూ. 20 వేల ఖర్చు ఏంటీ? ఎక్కడైనా ఉందా?. ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు.. భయపెడుతున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మావిగన్ అనగానే చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారు. అమరావతికి, మావిగన్‌కు మధ్య తేడా ఏంటో వైఎస్ జగన్ పలుమార్లు చెప్పారు. దాని గురించే మరోసారి వైఎస్ జగన్ స్పష్టత ఇచ్చారు. చంద్రబాబు చెప్తున్న అమరావతి అసాధ్యమైనదని, దాంట్లో 10 శాతంతో మావిగన్ అవుతుందని చెప్పారు. మావిగన్ ఆలోచనతో చంద్రబాబుకు పడరానిచోట దెబ్బ పడుతోంది. మావిగన్ అనగానే.. గుంటూరు, విజయవాడ కూడా మావిగన్‌లో భాగమేనని చంద్రబాబు అంటున్నారు. అమరావతికోసం చంద్రబాబు పెట్టాలనుకుంటున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టే ప్రాంతంలో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయా?. కానీ మావిగన్‌లో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయి. ఇప్పటికే వెస్ట్రన్ బైపాస్ వచ్చింది. సహజంగానే అమరావతి అభివృద్ధి చెందుతుందని సజ్జల వివరించారు. ప్రభుత్వ భూమి అయితే రాజధానికి బెటర్ అని వైఎస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. అందరికీ అందుబాటులో రాజధాని ఉంటుందని ఆరోజు అన్నారు. అమరావతిలో అవినీతి, దోపిడీ, ఆర్థిక భారం.. ఈ అంశాలన్నీ చెప్పారు. రాష్ట్రంలో ప్రజల డబ్బును వృథా చేయొద్దన్నందుకు వైఎస్ జగన్‌పై పడుతున్నారు. మాట మార్చింది వైఎస్ జగన్ కాదు.. కూటమి నాయకులే. మూడు రాజధానుల ప్రతిపాదనలో అమరావతికీ చోటు ఉంది. అమరావతి ప్రాధాన్యతను తగ్గించలేదు. లెజిస్లేచర్ క్యాపిటల్‌గా ఆ ప్రతిపాదనలో చోటు ఉంది. పైగా రైతులకు మేలు చేసింది వైఎస్ జగనే. అమరావతిలో వర్టికల్ డెవలప్‌మెంట్ చేస్తున్నారు. భూమి ఉన్నప్పుడు వర్టికల్ డెవలప్‌మెంట్ ఎందుకు చేస్తున్నారు?. రూపాయి అయ్యే చోట వంద రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు?. ఆ డిజైన్లకు ఎంత డబ్బు పెట్టినా అవుతుందా?. ఏ పనీ చేయకపోయినా రూ.47 వేల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.60 వేల కోట్ల పనులు అప్పగించేశారు. ఈ రూ.47 వేల కోట్లతో పోర్టులు, రాయలసీమ లిఫ్ట్, మెడికల్ కాలేజీలు, వెలిగొండ నిర్వాసితుల సమస్య, పోలవరం నిర్వాసితుల సమస్య, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఇవన్నీ కూడా పూర్తి చేయవచ్చని సజ్జల వివరణ ఇచ్చారు.

## ఏలూరులో కదం తొక్కిన రైతాంగం..

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు సందర్భంగా నిర్వహించిన హలో రైతన్న -ఛలో ఏలూరు కార్యక్రమంలో భాగంగా రైతుల మహా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర నలుమూలలు నుండి వచ్చిన అన్నదాతలు పెట్టారు. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకుండా రైతు ఆత్మహత్యలకు కారణం అవుతుందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభలు ఏలూరు నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు సందర్భంగా నిర్వహించిన హలో రైతన్న - - - -ఛలో ఏలూరు కార్యక్రమంలో భాగంగా రైతుల మహా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర నలుమూలలు నుండి వచ్చిన అన్నదాతలు కదం తొక్కారు.కళాకారుల డప్పు దరువులతో, నృత్యాలతో ఉత్సాహపూరితమైన వాతావరణంలో నెలకొంది. ఏలూరు నగరంలో నలుమూలల అరుణ పతాకాల అలంకరణలు రైతన్నల అడుగులతో హోరెత్తింది. చిరుజల్లుల మధ్య అన్నదాతలు కిసాన్ సభ జెండాలతో ఏలూరు నగరంలో భారీ కవాతు నిర్వహించారు. ముందుగా జూట్ మిల్ సెంటర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి భారీ రైతాంగ ప్రదర్శన రైతన్నల నినాదాలతో ప్రారంభమైంది. ఫైర్ స్టేషన్ మీదుగా జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఇండోర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అధ్యక్షత వహించారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజూ కృష్ణన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ లూటీకి పాల్పడుతున్నారని అయన తీవ్రంగా విమర్శించారు. అమెరికాలో ఒక్కొక్క రైతుకు సంవత్సరానికి 32 లక్షల రూపాయల రాయితీలుస్తుంటే భారతదేశంలో మాత్రం రైతులు చేసే వ్యవసాయాన్ని దండగ మారిన పనిగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెడుతున్న రైతన్నల ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరుగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 ఏళ్ల కాలంలో 10 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమిపై పనిచేస్తూ పంట పండిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో 30 లక్షల మంది కౌలు రైతులకు ఎటువంటి రాయితీ అందడం లేదని ఇది ఎంతవరకు సమంజసమో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అమెరికా కార్పొరేట్ వ్యవసాయ అనుకూల విధానాలను ఈ దేశంలో అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం తహతహలాడుతుంటే ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి నోరెత్తకుండా భజనపరులుగా మారిపోయారని దుయ్యబట్టారు..చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా మోడీ చట్టాలకు వంత పాడుతుంటే జగన్మోహన్ రెడ్డి మౌనం వహిస్తున్నారని రెండు వేరు వేరు మాత్రం కాదని అన్నారు. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రజలపై భారాలు కార్పొరేట్లకు సేవలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం మునిగి తేలుతుందని పేర్కొన్నారు. రైతుకు రాయితీ ఇవ్వడానికి సిద్ధం లేని ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు భూములను ఇస్తూ వేలకోట్ల రూపాయలను మాఫీ చేస్తూ ప్రజల సంపదలను దోచిపెడుతుందని ధ్వజమెత్తారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష,,ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య,కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి జిల్లాల్లో సాగునీరుతో పాటు రైతుల రక్తం కూడా ఆత్మహత్యల రూపంలో సెలయేరుల పారుతుందని చెప్పారు. గోదావరి జిల్లాలోని ఇలాంటి పరిస్థితుంటే కరువు జిల్లాలు వెనుకబడిన జిల్లాల్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఉదహరించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం కి 4,000 కోట్ల రూపాయల కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తయిపోతుందని ఏలూరు,, ఎన్టీఆర్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని అయినా సరే పాలకులు నిధులు కేటాయించకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఉచిత పంటల బీమా లేక రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేవంటూనే గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు 80 వేల కోట్ల రూపాయలతో ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో కొద్దిపాటి బడ్జెట్తో ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న చిన్న కారు, మధ్యతరగతి రైతులు సేద్యం చేస్తుంటే ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కౌలు రైతులకు అన్యాయం చేసిందని తాము వస్తే కౌలు రైతులను ఆదుకుంటామని కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్న ఎటువంటి చర్యలు చేపట్లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో పంట నష్ట పరిహారాలు,రుణాలు అందకపోవడంతో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వాపోయారు.రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఎరువులు ధరలు మాత్రం దారుణంగా పెంచుతున్నారని, రైతులను దిక్కుతోచని స్థితికి నెట్టవేయబడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే కేజీ బేసిన్లో ఉన్న చమురు నిక్షేపాలు ఆయిల్ నిక్షేపాలు ప్రజలకు వాటా అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆక్వా రైతులు కూడా దివాళా తీసే పరిస్థితులకు పాలకుల విధానాల కారణంగా ఉందని చెప్పారు.కొల్లేరు సమస్య దశాబ్దాలుగా హామీల రూపంలో తప్ప ఆచరణ లో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు.కొల్లేరుకు వలస పక్షులు వలస రావడమే కాకుండా కొల్లేరు ప్రజలు కూడా వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అయినా సరే పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని దుయ్యబట్టారు. బహిరంగ సభకు రైతాంగ ఉద్యమ నిర్మాత కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి స్వగ్రామం పోతునూరు నుండి అల్లూరి సీతారామరాజు స్వగ్రామం పాలకోడేరు మండలం మోగల్లు నుండి రైతు ఉద్యమ నాయకుడు గాదిరాజు శ్రీరామరాజు స్వగ్రామం భీమవరం నుండి ఆ చిత్రపటాలను తీసుకువచ్చి అఖిలభారత రాష్ట్ర నాయకులకు అందజేస్తూ నినాదాలు రూపంలో నివాళులర్పించారు.

# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగంని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనలను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తులను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుంబాలకు, యువతకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలన్నారు. దేశమే ప్రథమమనే భావనతో, మన బాధ్యతలను ఏడాది పొడవునా నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలి. చివరగా, భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది. శుక్రవారం జిల్లాలోని శృంగవరపుకోట మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్మలమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం - తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు. వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్.కోట నియోజకవర్గం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ఎర్ర బస్సు రానిచోట, ఎయిర్‌పోర్టు ఎలా వస్తుందని జగన్ అన్నారని.. ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గతంలో వలసలు వెళ్లేవారని.. ఇప్పుడు ఉత్తరాంధ్రకే వివిధ ప్రాంతాలవారు వలసలు వచ్చే పరిస్థితి ఉందని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లలిత కుమారి, ఎమ్మెల్సీలు రఘురాజు, శ్రీనివాస్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, అధికారులు హాజరయ్యారు.

## అమరావతిపై పూటకో మాట..

రాజధాని అమరావతిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ దృష్టిలో రాష్ట్రాన్ని నిలబెడితే విలన్.. కూల్చేస్తే హీరోలా? అని నిలదీశారు. సీఎం చంద్రబాబు విలన్ ఎలా అయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి రాజధానిపై అవాకులు, చెవాకులు పేలడం పూర్తిగా హాస్యాస్పదం. మీరు చెప్పే మావిగన్‌లో గుంటూరు ఉంది. అమరావతి కూడా గుంటూరు పరిధిలోనే ఉందని మరిచారా?అమరావతిపై పూటకో మాట.. నిమిషానికొక విష ప్రచారం వైకాపాది. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. రాష్ట్రమంతా అమరావతితోనే. అమరావతి అజేయం.. అమరావతే శాశ్వతం' అని మంత్రి పార్థసారథి అన్నారు. మీ రాజధాని ఏదంటే కాలర్ ఎత్తుకొని చెప్పే విధంగా అమరావతిని సీఎం చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. రాజధానిపై జగన్ రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న మావిగన్.. నిన్న విజయవాడ.. రేపేమంటారో అని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రాజధానిపై ఎన్నిరకాలుగా ఆడుకుంటున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మతిస్థిమితం లేని వ్యక్తిగా రాజకీయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రం ఆత్మాభిమానంతో ఆడుకోకూడదని అన్నారు.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం.. 40 మంది మృతి..

### పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు

### ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు

### బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!

### బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా సరిహద్దుల్లో ఘటన

పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని జోబ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదంపై బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించగా, పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బీజామృతంతో విత్తన శుద్ధికార్యక్రమం

మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన రైతు జొన్నలగడ్డ శ్రీనివాసరావు వరి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధికార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ ఆదేశాలు మేరకు డివిజనల్ ఇన్‌చార్జి ట్రైనింగు అసోసియేటు (ఎన్ఎఫ్ఏ) డి.మధుబాబు సూచనలతో ఐసీఆర్పీ శ్రీమతి జి.నళిని రైతులకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల విత్తనాలు మొలక శాతం పెరగడంతో పాటు విత్తనం మరియు నేల ద్వారా సంక్రమించే శిలీంధ్ర, బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులు నుంచి పంటకు సహజ రక్షణ లభిస్తుందని వివరించారు.

# పులిమద్ది ప్రభుత్వ పాఠశాలలో 11 మంది బోగస్ విద్యార్థుల నమోదు.





**నిన్న ఒక్క విద్యార్థి...నేడు నలుగురు విద్యార్థులు.**

**ఆ విద్యార్థులకు యూనిఫాం,పుస్తకాలు ఎక్కడ.**

**బోగస్ విద్యార్థుల హాజరుతో ప్రభుత్వ నిధుల దోపిడి.**

**మధ్యాహ్న భోజనం,కోడి గుడ్లు స్వహాచేస్తున్నారా.**

**విద్యాశాఖ అధికారులు తనికీలు నిల్.**

**వార్త వస్తేనే అధికారుల తనికీలు.**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 3 ( నంది పత్రిక )** నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 11 మంది బోగస్ విద్యార్థుల నమోదు బట్టబయలైంది.ప్రభుత్వ బడి దోపిడి గుట్టు రట్టయింది.పాఠశాలకు విద్యార్థులు రాకపోయినా వచ్చినట్టు హాజరు పట్టికలో నమోదు చేస్తూ ప్రభుత్వ నిధులు దోపిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ బడుల్లో ఇష్టారాజ్యంగా విద్యార్థుల హాజరు లేకపోయినా ఉన్నట్టు చూపిస్తూ కొన్ని ప్రభుత్వ బడుల్లో దోపిడి సాగిస్తున్నారు.విద్యా శాఖ అధికారులకు తెలియకుండా ఏమి జరగదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ బడుల్లో ఎన్నేళ్లుగా ఈ తతంగం జరుగుతున్నా పాపం పండి బట్టబయలైంది.రోజు హాజరు పట్టిక లో 14 మంది విద్యార్థులు హాజరవుతున్నట్టు నమోదు చేస్తున్న రోజు ఒక్క విద్యార్థి మాత్రమే వస్తున్నట్టు తెలుస్తోంది.మిగతా 13 మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చినట్టు హాజరు వేసి వారికి ప్రభుత్వం ఇచ్చే కోడి గుడ్లు,మధ్యాహ్న భోజనం,పుస్తకాలు,యూనిఫాం ఎక్కడికి పోయాయో ఆ అధికారులకే తెలియాలి.ఒక్క గ్రామం లోనే ఇంత దోపిడి జరుగుతుంటే నంద్యాల నియోజకవర్గంలోని ఉన్న బడుల్లో హాజరు పట్టి లో ఉన్న విధంగా విద్యార్థులు వస్తున్నారో,బోగస్ లెక్కలు చూపిస్తూ దోచుకుంటున్నారో తెలియాల్సి ఉంది.పాఠశాలలో పని చేసి ఉపాధ్యులతో పాటు,విద్యా శాఖ అధికారులపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకుంటే కానీ మరో సారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవు.వివరాల్లోకి వెళితే నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది.ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు చేరే విధంగా వారికి మధ్యాహ్న భోజనం,కోడి గుడ్లు,పుస్తకాలు,యూనిఫాం తదితర సౌకర్యాలు కల్పిస్తుంది.గతంలో ఆ పాఠశాలలో విద్యార్థులు బాగానే ఉన్నట్టు తెలుస్తోంది.పాఠశాలలకు ప్రభుత్వం పలు పథకాలు ఇస్తున్నా విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ కరువు కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గు ముఖం పడుతుంది.ప్రవేటు పాఠశాలల్లో కేవలం 8 వేలు జీతం తీసుకుంటున్న ఉపాధ్యులు తమ,తమ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగటానికి ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్య పెంచుతున్నారు.ప్రభుత్వ బడుల్లో మాత్రం లక్షల జీతాలు తీసుకుంటూ విద్యార్థుల సంఖ్య పెంచడంలో నిర్లక్షం వహిస్తున్నారు.ప్రస్తుతం ఉండే విద్యార్థులు సైతం ప్రభుత్వ బడులకు రామ్,రామ్ చెపుతూ ప్రవేటు పాఠశాలల్లో చేరుతున్నారు.ఈ నేపథ్యంలోనే పులిమద్ది ప్రభుత్వ పాఠశాలలో మీడియా మిత్రులు పర్యటనలో ఆసక్తికరమైన దోపిడి బట్టబయలు చేశారు.పాఠశాలలో 14 మంది విద్యార్థులు ఉన్నట్టు హాజరు పార్టీలో ఉన్నా అక్కడ ఉండేది ఒక్క విద్యార్థి ఉండడం సంచలనంగా మారింది.ప్రచార మాధ్యమాల్లో వార్త రావడంతో విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ బడిని సందర్శించారు.అధికారులు వస్తున్నారని మరో విద్యార్థులు ప్రత్యక్షం కావడం విశేషం.ప్రస్తుతం హాజరు పార్టీలో 14 మంది విద్యార్థులు హాజరైనట్టు ఆయన తనకి లో వెలుగుచూసింది.ఎన్నాళ్ళ నుంచి ఈ తతంగం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి.విద్యార్థులకు ఇచ్చే మద్యహనబోజనం,కోడి గుడ్లు,యూనిఫాం,పుస్తకాలు సైతం గుట్టుగా ఇన్నాళ్లు దోపిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.ఉన్నత అధికారులు లైట్ గా తీసుకోకుండా దోపిడి నీ లోతుగా దర్యాప్తు చేసి,పాఠశాలలు తనికీలు చేయని విద్యా శాఖ అధికారులపై సైతం శాఖాపరమైన చర్యలు తీసుకుంటే కానీ సమస్య పరిష్కారం కాదు.మరో విశేషం ఏమంటే ఈ రోజు పులిమద్ది కి వెళ్ళినా పాత్రికేయులు కొందరిని విద్యా శాఖ అధికారి కాసేపు మాట్లాడి బయటకు వెళ్లి పొమ్మని చెప్పడం విశేషం.నంద్యాల నియోజకవర్గంలో ఇలాంటి దోపిడి ఎన్ని ప్రభుత్వ బడుల్లో జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి.ఉన్నతాధికారులు ఎప్పుడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే తనికీలు చేయకుండా విధిగా తనికీలు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని మేధావులు పేర్కొంటున్నారు.




# అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి





## "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా మహానందిలో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**మహానంది, జులై 03 (నంది పత్రిక):–** అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలంలోని కమ్మ సత్రం నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లతో కలిసి "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సునీల్ షోరాణ్, ఏఎస్పీ మందా జావలి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

1)మహానంది మండలం, బొల్లవరం గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటస్వామి బొమ్మవరం గ్రామ పొలిమేరలోని సర్వే నెంబర్ 44 లో 1.5 సెంట్ల భూమిలో టీజీపీ కాలువ పోయిందని అధికారులు చెప్పడం జరిగింది కానీ ఈ భూమిలో పిజిపి కాలువ పోలేదు సర్వే చేసి నా భూమి నాకు ఉండేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

2) మహానంది మండలం, మహానంది గ్రామానికి చెందిన జి వెంకటరమణ మేము ముగ్గురం కుటుంబ సభ్యులము మా అమ్మ చనిపోయింది. మా నాన్న మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు మాకు ఎవరూ దిక్కులేరు. ఉండటానికి ఇల్లు కూడా లేదు దయచేసి మాకు ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

3) మహానంది మండలం, యు.బొల్లవరం గ్రామానికి చెందిన కే.మోహన్ సర్వే నంబర్ 232లో 95 సెంట్ల భూమి నా పేరు మీద ఉంది. ఈ భూమి రీ –సర్వే చేసిన తర్వాత 29 సెంట్లు ఇతరుల పేరు మీద ఎక్కించడం జరిగింది. రెవెన్యూ అధికారులు ఈ సమస్యను గుర్తించి నా భూమి నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.




# మహానంది పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ..**

**బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం..**



**మహానంది జూలై 03 (నంది పత్రిక):–** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మహానంది పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ అక్కడ పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన బాధితులతో స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది, ఫిర్యాదులపై స్పందన ఎలా ఉందనే విషయాలపై స్పష్టత తీసుకున్నారు.స్టేషన్ పరిసరాలు గురించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ కేసులలో కట్టుబడిన వాహనాల గురించి ఆరా తీశారు."పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి తక్షణమే స్పందించి చట్టపరిధిలో న్యాయం చేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి.బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదు.బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం.జావళి, తాలుకా రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి

**ప్రజల నుండి సానుకూల స్పందన పెంచే విధంగా అధికారులు ప్రజలకు సేవలు అందించాలి - కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల కేంద్రంలో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం 4 వ పర్యటన లో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు పరిష్కరించడం పై అధికారులు, సిబ్బందికి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో అర్జీలు పరిష్కారం కావడంలేదని, అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలలో అధిక శాతం భూమికి సంబంధించినవే ఉన్నాయని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు తుగ్గలి మండలంలో నిర్వహించిన 4 పీజిఆర్ఎస్ కార్యక్రమాల్లో మొత్తం 300 అర్జీలు రావడం జరిగిందని, అందులో 105 పరిష్కరించగలిగామని కలెక్టర్ తెలిపారు. రీ సర్వేలో ఎక్స్టెంట్ వేరియేషన్, 22ఎ సంబంధించిన అర్జీలు ఎక్కువగా రావడం జరుగుతోందని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పరిష్కరించడానికి సమయం పట్టే వాటిని మాత్రం ప్రయారిటీలో (ప్రాధాన్యత క్రమంలో) పెట్టుకుని, వాటిని కూడా ఒక నెల లేదా ఒకటిన్నర నెలలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య విరాళాల్లో అవినీతిపై స్పందించిన ఆర్ఎస్ఎస్

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయం విరాళాల చోరీ ఆరోపణలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న సంఘ్, విచారణలో దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ వివాదం నేపథ్యంలో హిందూ సమాజం సంయమనం పాటించాలని పిలుపునిచ్చింది. ఈ కుంభకోణంపై ఆర్ఎస్ఎస్ తొలిసారిగా శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంఘ్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబళె మాట్లాడుతూ, "ఈ ఉదంతం అత్యంత దురదృష్టకరం. ఇది యావత్ సమాజంతో పాటు రామ్‌భక్తుల మనోభావాలను, వారి అచంచల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది.

# అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్స్ కు తక్షణమే వేతనాలు పెంచాలి

## ఏపీ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్ యూనియన్ నాయకులు





**కర్నూల్ సిటీ నంది పత్రిక** శుక్రవారం ఉదయం 12 గంటలకు, కర్నూలు సి ఆర్ భవన్ నందు అంగన్వాడి వర్కర్ల హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జానకిలు పాల్గొని ఈ క్రింది సమస్యలను ప్రస్తావించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కు పలు ప్రధానమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఎందుకంటే అంగన్వాడి కేంద్రాలలో, గర్భవతులు బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులకు, ప్రభుత్వం ఇచ్చే, రైస్, దాలు,ఆయిలు, బాలామృతము బాల సంజీవని కిట్టు, ఎగ్స్ మిల్క్, వీటన్నింటిని వారికి ఇంటికి టేకుమ్ రేషన్ ఇవ్వడానికి, స్టాక్ లన్ని సమయానికి రాక, తీవ్ర ఇబ్బందులకు ( ఆన్లైన్ మొబైల్ లో ) గురి అవుతు వర్కర్లందరూ అనారోగ్యాలకు గురి ఆవుతూ బీపీలు షుగర్లు పెరిగిపోతూ చాలా ఇబ్బందులు పడుతున్నాము. మరియు మూడు నుండి ఆరు సంవత్సరముల చిన్నారులకు ప్రీస్కూల్ నిర్వహించాలి. మరియు పై పనులు చేయడానికి సమయం సరిపోక, ప్రభుత్వం ఇచ్చిన మొబైల్లు సహకరించక, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాము. మరియు, గర్భవతులకు, బాలింతలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పథకం ఆన్లైన్ చేయటం, మొబైల్ సహకరించక, టవర్లు రాక, నెట్ సెంటర్లలో డబ్బులు ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ అయినప్పటినుండి, గర్భవతులు, బాలింతలు డబ్బులు ఇంకా రాలేదని, అంగన్వాడి సెంటర్ల చుట్టూ, అంగన్వాడి టీచర్ల ఇండ్ల చుట్టూ, తిరిగి తిరిగి పోతున్నారు, మరియు స్టాకులు లేటుగా వస్తున్నందువలన, వచ్చిన వెంటనే ఇస్తున్నప్పటికీ,పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ సర్వేలో లాభకుత్తులు రెండు నొక్కుతున్నారని, పదేపదే మెసేజ్ లు పెట్టి సంబంధిత అధికారులు వర్కర్స్ ను తీవ్ర అనారోగ్యాలకు గురిచేస్తున్నారు.

**ఇది ఎంత మాత్రం సమంజసం అనేది, పై అధికారులు గమనించాలి.** దీనికి తోడుగా మరియు ఈ వారంలో, నవచేతన యాప్ లో, పిల్లలకు సంబంధించిన, హెల్త్ కండిషన్ కు సంబంధించి, ఒక బిడ్డకు 20 నిమిషాలు, తల్లిదగ్గర సమాచారం తీసుకుని, బిడ్డ వివరాలు పొందుపరచాలని, పదేపదే మెసేజ్లు పెడుతూ, వర్కర్స్ ను సంబంధించిన అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీటితోపాటు పోషణ ట్రాకర్లో యఫ్ ఆర్ యస్ చేయాలి. బాల సంజీవిని లో 25 రోజులకు, టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నట్లు అన్ని వివరాలు పొందుపరచాలి. మరియు హెల్పర్ల ప్రమోషన్ లో సర్వీస్ ను మూడు సంవత్సరాల కుదించాలని, మరియు ప్రీస్కూల్ జరపాలి. మనకున్నటువంటి తొమ్మిది నుండి నాలుగు గంటల సమయంలోపు ఈ పనులన్నీ చేయలేక, మెసేజ్లు వత్తిడి తట్టుకోలేక, రోజురోజుకు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారు. దీనికంతటికి ప్రభుత్వమే కారణము. రోజురోజుకు పని భారం పెంచుతూ, కేంద్రాల నిర్వహణ చాలా ఇబ్బంది అవుతున్న పరిస్థితి. కావున 6 వ తేదీ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించుచున్నాము. అంతలోపు సంఘాల నేతలు పిలిపించి సమస్యలు పరిష్కరించాలి. లేనిపక్షంలో, సోదర సంఘాలన్నింటినీ కలుపుకొని, ఉద్యమం బాట పట్టవలసి వస్తుందని ప్రభుత్వానికి, సంబంధించిన అధికారులకు తెలియజేస్తున్నాము. సమస్యలు పరిష్కరించమని, వెంటనే వేతనాలు పెంచాలని, మంత్రివర్యులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ , కమిషనర్ కడకు వెళ్లినప్పుడు అంతా, ఇంకొక అదనపు పనిని పెంచుతూ , తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.రాష్ట్రంలో ఉన్న వర్కర్స్, హెల్పర్స్ అంతా, ఈ పనులన్నీ చేయలేక అనారోగ్యాల పాలవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి, ఆరోగ్యశ్రీ ఎక్కడ పని చేయడం లేదు. ప్రభుత్వ పథకంలో గత 50 సంవత్సరాల నుండి పనిచేస్తూ, ఎలాంటి ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ , సౌకర్యాలు లేక చేతి డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోలేక, అక్కడక్కడ చనిపోతున్నారు, కొన్నిచోట్ల రాజీనామాలు చేసి వెళ్ళిపోతున్నారు, అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదు, ఇస్తామన్న గ్రాజుడ్యూటీకి, ఇంతవరకు సరియైన గైడెన్స్ లేవు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలి.లేనియెడల ఉద్యమమే మార్గంఅని ఏపీ అంగన్వాడి వర్కర్, & హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ తెలియజేశారు. ప్రెస్ మీట్ తదనంతరం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో, సీనియర్ అసిస్టెంట్ సురేష్ రెడ్డి కి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని, 6 వ తేదీ కలెక్టరేట్ ధర్నాకు, టీచర్లకు మాత్రం ఒక్కరోజు సెలవుతో పర్మిషన్ ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారు జె . లలిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి. యన్ . లెనిన్ బాబు జి . చంద్రశేఖర్ ఏఐటీయూసీ సిటీ ప్రెసిడెంట్ కె . చౌడేశ్వరి జిల్లా ప్రధాన కార్యదర్శి, జానకి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌తో ఎన్నికల వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముదిగుబ్బ మండల ముఖ్య నాయకులతో, అనంతరం ధర్మవరం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ధర్మవరం రూరల్, అర్బన్ ప్రాంతాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక చర్య అని అన్నారు. ఎస్ఐఆర్‌ను రాజకీయ కోణంలో కాకుండా, ఓటరు జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించే ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియగా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ పేర్లు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లు వంటి లోపాలను సరిదిద్దడం ద్వారా ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. పరిశుభ్రమైన, ఖచ్చితమైన ఓటరు జాబితాలు ఉంటే అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు లభిస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, ప్రతికార్యకర్తబాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ప్రజలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అవకాశం కల్పించినప్పటికీ, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా ఉండడం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. అందువల్ల ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు, రాజకీయ అపార్థాలకు తావు ఇవ్వకుండా ప్రజలు ఎన్నికల సంఘానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ప్రతి కార్యకర్త తమ పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన చోట ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా సవరణలు, చేర్పులు జరిగేలా కృషి చేయాలని సూచించారు.ప్రజాస్వామ్యానికి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలే బలమైన పునాది అని, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ పార్టీ సహకరించడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అవసరమని సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధం చేపట్టాలి

### ప్రతిరోజూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, బ్యూరో చీఫ్ జూలై 3 : నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత తో నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు, నగర ప్రజలకు ప్రతిరోజూ సురక్షిత తాగునీటి సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. డ్రైనేజీ కాలువ లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నగరంలో చెత్త కుప్పలు పేరుకు పోకుండా పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. నగర పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో ( ఎస్ ఐ ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 ప్రాధాన్యతగా తీసుకొని ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

సమావేశంలో ఇంచార్జి నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి వివిధ విభాగాల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, ఎగ్జామినర్ రామచంద్రారెడ్డి, హెల్త్ ఆఫీసర్ డా. యువఅన్వేష్, డీసీ ఓ దేవికుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, డి ఈ లు, సానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి 'ఎస్ఐఆర్' స్పెషల్ క్యాంపెయిన్

### రెండు రోజుల పాటు ఇంటింటికీ బిఎల్వోలు

### కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా శని, ఆదివారాల్లో 'స్పెషల్ క్యాంపెయిన్ డే'ను నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎల్వోలు ఇంటింటికి వచ్చి ఎన్యూమరేషన్ ఫాంలు స్వీకరణ, డిజిటలైజేన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వచ్చి, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీనికి రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సైతం బీఎల్‌వోలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రతి ఓటర్ రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఈఆర్వో కోరారు.

# ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**అధ్యక్షులుగా సందీప్ కుమార్,కార్యదర్శి గా మేడా చంద్రశేఖర్, కోశాధికారి గా సురేష్ ప్రమాణ స్వీకారం చేస్తారు. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు అతిధులుగా పాల్గొంటారు. నూతన కార్యవర్గంతో డాక్టర్ రవి కృష్ణ ప్రమాణస్వీకారం చేయిస్తారు.**



**నంద్యాల సిటీ బ్యూరో జులై 3 ( నంది పత్రిక )** నంద్యాల లయన్స్ క్లబ్ 2026 -27 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం రామకృష్ణ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ లతో పాటు మిగిలిన కార్యవర్గంతో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ప్రమాణస్వీకారం చేయిస్తారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు అతిధులుగా పాల్గొంటున్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ తో పాటు గత సంవత్సర కాలంగా సేవలందించిన అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడిన సందీప్, మేడా చంద్రశేఖర్, సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు. గత సంవత్సర కాలంగా నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరించిన సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ 100 సేవా కార్యక్రమాలను నిర్వహించి నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతిష్టను ఇనుమడింప చేశారని అభినందించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ,విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# ఓటు నమోదులో నిర్లక్ష్యం వద్దు

### సర్వే ఫారమ్‌ల పూర్తికి పది రోజుల గడువు

### నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 3 ( నంది పత్రిక )** నంద్యాల టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న సర్వే ప్రక్రియ సజావుగా సాగుతున్నప్పటికీ, ఫారమ్‌లను నింపిన తర్వాత చాలామంది వాటిని వెనక్కి ఇవ్వడం లేదని అన్నారు. నంద్యాల ప్రజలందరూ తప్పనిసరిగా ఫారమ్‌లను నింపి సంబంధిత అధికారులకు తిరిగి అందజేయాలని కోరారు. ఫారమ్ నింపే విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్నా సరే, అక్కడ అందుబాటులో ఉన్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ) మరియు బూత్ లెవల్ ఏజెంట్లను (బిఎల్ఏ) లను సంప్రదించి, ఎటువంటి తప్పులు లేకుండా ఫారమ్‌లను పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఈ నెల 14వ తేదీలోపు పూర్తి చేయాలని, ప్రతి ఓటు చాలా కీలకమైనదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్‌లు అందరూ కూడా యాక్టివ్‌గా ఉండి, ఇంటింటికీ వెళ్లి ఫారమ్‌లను నింపేలా చూడాలని ఆదేశించారు. ఇది మనందరి భవిష్యత్తు కోసం చేస్తున్న పని కాబట్టి, ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటరు ఓటు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా చూడాలన్నారు. రాబోయే పది రోజుల పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్రాంతి లేకుండా, అంకితభావంతో ఈ పనిని పూర్తి చేయాలని ఎన్ఎండీ ఫిరోజ్ పిలుపునిచ్చారు. తానూ స్వయంగా రేపటి నుంచి పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షిస్తానని తెలిపారు.



# దేశంలో దొంగల రాజ్యం నడుస్తుంది

**ప్రమాదకరంలో భారతదేశం**
**దేశంలో ప్రతి రోజు 31 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు**
**రాముని పేరుతో దోపిడి చేసిన పెద్దతలకాయలను అరెస్టుచేయాలి సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ చేయించాలి**
**రాష్ట్రంలో పోలీసులు- నాయకులు దోచేస్తున్నారు.**
**సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ**

**కర్నూలు సిటీ నందిపత్రిక** దేశంలో దొంగల రాజ్యం నడుస్తుందని, బీజేపీ ప్రభుత్వం అయోధ్యా రాముని పేరుతో నిధులు వసూళ్ళు చేసి వేల కోట్ల రూపాయలు దోచేశారని అమాయలకును అరెస్టుచేసి చేతులు దులుపుకోకుండా వెనుక ఉన్న పెద్దతలకాయలను అరెస్టుచేయాలని సుప్రీంకోర్టు జడ్జీ చేత న్యాయ విచారణ చేయించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఆర్ భవన్ లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలనే కాకుండా రామున్ని కూడా మోసం చేసిందన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లు వ్యవహరిస్తున్నాయన్నారు. 12 సంవత్సరాల బీజేపీ పాలనలో ఇచ్చిన హామీలు ఏమి అమలు చేయకుండా ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తున్నాయని ఆరోపించారు. హిందూవు - ముస్లిం- క్రిష్టియన్ల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మాకు ప్రజల ఆమోదం ఉందంటూనే పశ్చిమ బెంగాల్ లో 96లక్షలు, తమిళనాడులో 74లక్షలు, కేరళాలో 72లక్షలు, ఓట్లు తొలగించారన్నారు. ప్రతిపక్షపార్టీల ఓట్లు తొలగించి గెలిచిన అది తన గెలుపుగా చెప్పుకుంటుందని ఎద్దేవ చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఏమి చేశారో చెప్పాలన్నారు. దేశంలో ప్రతి రోజు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని




ఆవేధన వ్యక్తం . అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఏమి చేశారో చెప్పాలన్నారు. దేశంలో ప్రతి రోజు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ 12 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని నేడు ధరలు అకాశాన్ని అంటుతున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో లో ముడిచమురు ధరలు తగ్గితే పెట్రోల్, డీజీల్ ధరలు ఎందుకు - తగ్గించలేదని ప్రశ్నించారు. అయోధ్యలో రాముని గుడినిర్మాణం పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి వాటిని దోచుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తూతూ - మంత్రంగా అమాయకులను అరెస్టు చేసి చేతులు దులుపుకోకుండా దాని వెనక ఉన్న పెద్దతలకాయలను కూడా అరెస్టు చేయాలన్నారు. 39 కేజీల వెండి కూడా అపహరణకు - గురైనాట్లు ఆరోపణలు ఉన్నాయని సుప్రీంకోర్టు జడ్జీచేత న్యాయ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై ఆందోళన చేస్తున్నామన్నారు. సెప్టంబరు 1న చలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 6 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలో పాదయాత్ర చేస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు కడప స్టీల్ ప్లాంట్ శుక్రవారం 5వ సారి శంఖుస్థాపన చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్యాక్టరీకి గతంలో వైఎస్ఆర్, చంద్రబాబు, జగన్ లు నాలుగుసార్లు శంఖుస్థాపన చేశారని చంద్రబాబు నాయుడు 5వ సారి శంఖుస్థాపన చేస్తున్నారని 6వ సారి శంఖుస్థాపన చేయకుండా పూర్తిచేయాలని చంద్రబాబుకు సూచించారు. .2029 ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు అమరావతి - మావిగన్ అజెండాతో ఎన్నికలు జరుగాయని ఏమాత్రం సరైంది కాదన్నారు. 2028 నాటికి అమరావతి రాజదాని పూర్తి అవుతుందన్నారు. జగన్ అమరావతిపై విమర్శలు చేయడం మంచిది కాదని రాష్ట్రంలో అనేక సమస్యలపై ప్రజలు సతమతమైతున్నారని వాటిపైదృష్టిసారించాలన్నారు. రాష్ట్రంలో లాకప్డెత్ లు జరగడం దురదృష్టకరమని చనిపోయిన తరువాత శవాన్ని కూడా కుటుంబ సభ్యులకు అప్పగించ కుండా దహనం చేయడం దుర్మార్గమన్నారు. దీనికి కులం అడ్డుపెట్టడం దురాణమన్నారు. రాష్ట్రంలో పాలన భ్రష్టుపట్టిపోయిందని, పోలీసులు, నాయకులు కుమ్మకై దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపు నివ్వడం పట్ల అభినందిస్తున్నామన్నారు. వెంటనే కళాశాలల్లో, యూనివర్శిటీల్లో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ రంగరాజన్ సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప,సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్‌లో జాప్యం తగదు

## 'ఎస్ఐఆర్' ప్రక్రియలో రోజువారీ లక్ష్యాలను పెంచుకోవాలి

## కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా స్వీకరించిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బీఎల్వోలను ఆదేశించారు. శుక్రవారం ఆయన 17వ పోలింగ్ కేంద్రం పరిధిలోని అశోక్‌నగర్ కే.సీ. కెనాల్ బండ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం బిఎల్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, రోజువారి లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ గడువు సమీపిస్తున్నందున ఎలాంటి జాప్యానికి తావులేకుండా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ బిఎల్వోలకు సూచించారు. స్వీకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పెండింగ్‌లో ఉంచకుండా, ఓటరు వద్దే డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలు ఉంటే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏల సహకారంతో సంబంధిత ఓటర్లను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలన్నారు. ప్రతి బీఎల్వో రోజువారీ లక్ష్యాలను పెంచుకుని, జూలై 14 గడువుకు ముందే ఎన్యూమరేషన్‌తో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తిచేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. అత్యల్ప శాతంలో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేన్ ఉన్న బిఎల్వోలపై సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

# పాదయాత్రికులకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలి

## శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో బీజేపీ జనతా వారధి కార్యక్రమంలో వినతిపత్రం



**నంది పత్రిక ఆత్మకూరు...**నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో ప్రజల నుంచి పలువురు వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మైనారిటీ మోర్చా నాయకురాలు మోమిన్ షబానా, విశ్వహిందూ పరిషత్ నాయకులు శ్రీధర్ గుప్తా, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైర్లుటిగూడెం, నాగలూటిగూడెం గ్రామాల ప్రజలు, శ్రీశైలం పాదయాత్రికులు, శివస్వామి భక్తులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. బైర్లుటిగూడెం మీదుగా వందల ఏళ్లుగా శ్రీశైలం పాదయాత్ర సాగుతున్న సంప్రదాయ మార్గాన్ని ఏపీ టూరిజం శాఖ గేట్లు ఏర్పాటు చేయడం, అటవీశాఖ ఆంక్షలు విధించడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అందువల్ల ఏపీ టూరిజం గేట్ల మార్గానికి బదులుగా బైర్లుటిగూడెంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపం నుంచి ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేసి, శ్రీశైలం పాదయాత్రికులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా దర్శనానికి వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

# ఏపీ మామిడి రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో తోతాపురి మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. రైతుల ఆదాయం పెంచేందుకు, ధరల పతనానికి కారణాలు గుర్తించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా తెలుసుకున్నారు. తోతాపురి మామిడి ధరలు భారీగా పడిపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# గోళ్ళ రాజేష్ ని పూర్ణ కుంభంతో నిమిషాంబ దేవి ఆలయంలోకి స్వాగతం పలికారు ప్రధాన అర్చకులు..





**గోళ్ళ రాజేష్ ని పూలమాలలు, శాలువాలతో ఘణంగా సమన్మానించి అమ్మవారి ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రం ను అందించారు నిమిషాంబ అమ్మ వారి దేవస్థానం కమిటీ..**
**నిమిషాంబ దేవి అమ్మవారి ఆశిస్సులతో పాటు అర్చకులు పవిత్ర మంత్రోచ్ఛారణలతో గోళ్ళ రాజేష్ ని ప్రత్యేక ఆశీర్వచనాలను అందించారు..**
**గోళ్ళ రాజేష్ ని తమ కుటుంబంలో సోదరుడుగా భావించిన మహిళా భక్తులు గోళ్ళ రాజేష్ ని ఘనంగా సత్కరించి అమ్మవారి గుర్తుని బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 3 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని చెరువు కట్ట వద్ద వెలసిన శ్రీ శ్రీ నిమిషంబాద్ దేవి అమ్మవారి ఆలయము కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు నంద్యాల వాసి అయిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్ శ్రీ శ్రీ నిమిషాంబ దేవి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని శ్రీశ్రీ నిమిషాంబ దేవి అమ్మవారిని,పరమేశ్వరుని, బంగారమ్మ దేవి తల్లి ఆశీస్సులను పొందారు గోళ్ళ రాజేష్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు ప్రధాన అర్చకులు గోళ్ళ రాజేష్ ని పూర్ణకుంభంతో దేవాలయంలోకి ఆహ్వానం పలికారు. అదేవిధంగా నిమిషంబ దేవి అమ్మవారిని పరమేశ్వరుడి ఆశీస్సులతో పాటు బంగారమ్మ దేవి తల్లి ఆశీస్సులను ప్రధాన అర్చకులు పవిత్రమైన మంత్రోచ్ఛారణలతో గోళ్ళ రాజేష్ కు అమ్మవారి ఆశీస్సులు స్వామివారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని రాబోవు కాలంలో గోళ్ళ రాజేష్ మరింత నంద్యాల నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరియు ఇంకా ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని గోళ్ళ రాజేష్ శ్రీ శ్రీ నిమిషాంబ దేవి అమ్మవారి ఆశీస్సులతో మరింత అభివృద్ధిలోకి రావాలని వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలనిమనీ ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ కార్యక్రమాలు చిరస్థాయిగా ప్రజలందరికీ చేరాలని ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గోళ్ళ రాజేష్ ని ఆశీర్వచనాలు అందించారు ఆలయం అభివృద్ధికి 500000/-లక్షల ఆర్థిక సాయం చేయడం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకున్న గోళ్ళ రాజేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు గోళ్ళ రాజేష్ ని తన కుటుంబంలోని సోదరుడుగా భావించి గోళ్ళ రాజేష్ ని పూలమాలు,శాలువలతో ఘనంగా సత్కరించి అమ్మవారి గుర్తును బహుకరించారు.

# కర్నూలు జిల్లా టెలికాం చరిత్ర పుస్తకం ఆవిష్కరణ.



## రిటైర్డ్ బి.ఎస్. ఎన్.ఎల్ ఉద్యోగి సి.వెంకటేశం సేవలు ప్రశంసనీయం.

## ఆధునిక సంకేతికత తో వేగవంతంగా సమాచారం అందుతుంది.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 3 ( నంది పత్రిక )** పూర్వకాలంలో సమాచారం ఒకరి నుంచి మరొకరికి సమాచారం ఆలస్యం అయ్యేది ,ఆధునిక సాంకేతికతతో సమాచారం వేగవంతం అయిందని శ్రీ రామకృష్ణా డిగ్రీ,పీజీ కళాశాలల అధినేత జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో ఈరోజు శుక్రవారం పుస్తక ఆవిష్కరణ మహోత్సవం అనే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పుస్తక రచయిత అయినటువంటి కే. సి .వెంకటేశం పుస్తక సమీక్షలు డా. గెలివి సహదేవుడు పుస్తక స్వీకర్త ప్రొఫెసర్ డా. రామకృష్ణారెడ్డి స్ర్త.రమేష్ , ఎ.సయ్యద్ జాఫర్ , సుబ్బారాయుడు టెలికాం సభ్యులు అలాగే విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని పుస్తక ఆవిష్కరణతో ప్రారంభించారు. పుస్తకం పేరు "కర్నూలు జిల్లా టెలికాం చరిత్ర" పుస్తక స్వీయకర్త డా.జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ముఖ్య అతిథులకు , విద్యార్థులకు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వకాలంలో ఎంతో ఆలస్యంగా సమాచారం ఒకరి నుంచి ఒకరికి చేర వేసేవారు కానీ ఇప్పుడు పెరిగిన ఆధునిక సాంకేతికత వలన త్వరగా సమాచారం ఇతరులకు చేరవేయడం ద్వారా దాని వలన కలిగే ప్రమాదాన్ని నివారిస్తున్నాము మరియు సమయాన్ని కూడా ఎంతో కాపాడుకుంటున్నామని తెలియజేశారు. యు టెలికాం సంస్థ వారే మనకు ఇంటర్నెట్ అవకాశం కల్పించారు. మొట్టమొదటిగా మన కళాశాలకు ఇంటర్నెట్ ఎస్టిడి చరవాణి సదుపాయాన్ని కలిగించారు. ఇప్పుడున్న సమాజంలో ఎంతో మార్పు వచ్చింది ఆధునికత పెరగడం వలన ఎంతో మంది విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారు. చరవాణిని మొట్టమొదటగా పరిచయం చేసింది బిఎస్ఎన్ఎల్ టెలికాం సంస్థ వారు. కే. సి .వెంకటేశం ఈ పుస్తకమే కాకుండా ఇంకా రెండు పుస్తకాలు రాశారు అవి కూడా మీకు ఉపయోగపడతాయి అన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఆయన రిటైర్డ్ అయ్యాక కూడా చిన్నపిల్లలకి ఇంగ్లీష్ గ్రామర్ చెప్పడానికి వెళ్లేవారు. అలాగే ఆయన ఇంకా ఎన్నో పుస్తకాలు రాయాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమ సమీక్షలు డా. గెలివి సహదేవుడు మాట్లాడుతూ" గురువు గొప్పతనం అనేది శిష్యుల పైనే ఆధారపడి ఉంటుంది"డాక్టర్ రామకృష్ణారెడ్డి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించాలని ఆయన తపన. ఆధునికతకు సంబంధించినది ఈ పుస్తకం. ఈ పుస్తకం చదవడం వలన పూర్వకాలంలో ఆధునికత మరియు ఇప్పటి కాలంలో ఉన్న ఆధునికత సాంకేతికత మధ్య భేదాలు మీకు స్పష్టంగా తెలుస్తాయి. ఇప్పుడున్న ఆధునికత వలన మనం ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నాము సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాము. అందరూ సాంకేతికత గురించి తెలుసుకొని మంచి మార్గంలో వినియోగించుకోవాలని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు.

సయ్యద్ జాఫర్ అలీ మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని స్వీకరించినటువంటి డా. రామకృష్ణారెడ్డి సమీక్షలు సహదేవుడు అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి టెలికాం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టెలికం అనేది దినదిన అభివృద్ధి చెందుతుంది ఇతర దేశాలతో పోటీపడేటట్టుగా మనం ముందు బాటలో అడుగులు వేస్తున్నాము. మన నంద్యాలలో ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ వెనక వెంకటేశం గారి హస్తం ఎంతో ఉంది .10 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశారు అహర్నిశలు టెలికాం అభివృద్ధి కోసం వారు ఎంతో పాటుపడ్డారు. మొబైల్ టవర్ల కోసం ఎంతో కష్టపడి నంద్యాలలో స్థాపించారు. వెంకటేశం పుస్తకం రాస్తారు అంటే చాలా చరిత్ర ఉంది ఎంతో శ్రమపడి పుస్తకం రాయడం జరిగింది ప్రతి ఒక్కరూ ఈ పుస్తకం చదివి ఆధునికత గురించి తెలుసుకోవాలి అని తెలియజేశారు. రచయిత కే.సి .వెంకటేశం మాట్లాడుతూ ఈ పుస్తకం నేను డా. జి. రామకృష్ణారెడ్డి కి అంకితం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలియజేశారు. సాంకేతికత ఎలా పెరిగింది అని వివరంగా ఈ పుస్తకంలో ఉన్నాయి అని తెలియజేశారు. పుస్తకాలను వృధా కానేయకుండా వాటిల్లో ఉన్న సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి ఎంతో కొంత జ్ఞానం అనేది పెరుగుతుందని తెలియజేశారు. 2003 సంవత్సరంలో మొబైల్ టవర్స్ లేవు ఆ సందర్భంలో మన వ్యవస్థాపకులు అయిన డా.జి .రామకృష్ణారెడ్డి , శిల్ప రావు కర్నూల్లో ఒక సదస్సు ఏర్పాటు చేసి వారు ఈ మొబైల్ టవర్స్ ఏర్పాటు చేయడానికి ఎంతో సహాయపడ్డారు అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బిఎస్ఎన్ఎల్ విలువ కాపాడుకోవాలి ఆ ఉద్దేశంతో ఈ పుస్తకం రాశాను చాలా మంచి విషయాలు ఈ పుస్తకంలో పేర్కొన్నాము అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాలలో ఉన్నటువంటి విద్యార్థిల అందరికి కర్నూలు జిల్లా టెలికాం చరిత్ర అనే ఈ పుస్తకాన్ని అందించారూ. చివరగా రచయిత అయినటువంటి కేసు వెంకటేశం టెలికాం సభ్యులు పుస్తక స్వీయకర్త అయినటువంటి డా. జి. రామకృష్ణారెడ్డి కి ఎంతో ఘనంగా సన్మానం చేశారు. కళాశాల వారు విచ్చేసినటువంటి అతిథులైన కే. సి.వెంకటేశం డా .గెలివి సహదేవుడు ,సయ్యద్ జాఫర్ కి, .జి.రమేష్ కి, సి .సుబ్బారాయుడు కి కళాశాల వారు ఎంతో ఘనంగా సన్మానం చేశారు. ఇంతటితో ఈ కార్యక్రమాన్ని ముగించారు.



# దేశంలో మార్పు విద్యార్థులు - యువతతోనే సాధ్యం

**విద్యార్థులు యువత రాజకీయాల్లోకి రావాలి**

**దేశానికి మేధావులను అందించిన ఘనత ఏఐఎస్ఎఫ్ దే**

**యూనివర్శిటీలు- కళాశాల్లో ఎన్నికలు నిర్వహించాలి**

**నేడు ప్రజాప్రతినిధులు అవినీతి అనే సింగిల్ ఎజెండాతో పాలన**

**ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మ**

**విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**నవశకానికి యువత నాంది**

**పలకాలి : సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ**




**కర్నూల్ సిటీ నంది పత్రిక** దేశంలో మార్పు రావాలంటే అది విద్యార్థులు - యువతతోనే సాధ్యమని, విద్యార్థులు-యువత రాజకీయాల్లోకి రావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం నగర శివారులోని టీజీఆర్ పంక్షన్ హాలులో నిర్వహించి ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానికి రాజకీయ శిక్షణా తరగతులలో ఆయన మూడవ రోజు అంతర్జాతీయ జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి కుళ్ళాయిస్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో యువత- విద్యార్థులదే కీలక పాత్ర అన్నారు.వారు తలచుకుంటే ప్రభుత్వాలు కూలతాయి - లేస్తాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో, తమిళనాడు లాంటి రాష్ట్రాలలో ప్రభుత్వాల మార్పుకు విద్యార్థులు - యువతదే కీలకమన్నారు. విద్యార్థులను-యువతను తక్కువ అంచనా వేయకుడదని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేషన్ విద్యార్థులను రాజకీయాల్లోకి రావాలనడంను స్వాగతిస్తున్నామని, ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ యూనివర్శిటీ- కళాశాల్లో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నేడు డబ్బు ఉన్నవాళ్ళె ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని ప్రజాసేవ చేసే వారికి అవకాశం లేకుండా పోయిందని, ప్రముఖ పార్టీలు కూడా డబ్బుఉన్న వారికే సీట్లు కేటాయిస్తున్నాయని విమర్శించారు. డబ్బు ఉన్నవాళ్ళు అసెంబ్లీకి పోయి సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజల కోసం ఆలోచిస్తారా అని ఆయన ప్రశ్నించారు. అందుకే ఖచ్చితంగా మార్పు కావాలన్నారు. రాష్ట్రంలో 80శాతం ఎమ్మెల్యేలు సంపాదనే ధ్యేయంగా సింగిల్ ఎజెండాతో పనిచేస్తున్నారని ఆరోపించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత తాము చెప్పినదే వేదమని, అన్ని దేశాలు తమ కనుసన్నలోనే ఉండాలని చెప్పడం దుర్మార్గమన్నారు. వెనుజులా దేశ అధ్యక్షున్ని నికోలస్ను అరెస్టుచేసి బంధించడం దారుణమన్నారు. అనంతరం ఆదేశంలో వారికి అనువైన వారిని స్త్రీ నియమించి పాలన సాగించడం జరుగుతుందన్నారు. ఇరాన్ దేశం మీదకు ఆదేశ సుప్రీమ్ అలీ కమేన్లను అయన భార్యను చంపి దేశాన్ని స్వాదీనం చేసుకోవాలని కుట్ర చేశారని అయితే ఆదేశం ఏమాత్రం సరేండర్ కాకుండా యుద్ధంకు సిద్దం కావడంతో చివరకు సంధికి రాయబారంకు పావులు కదుపుతున్నారని ఎద్దేవ చేశారు. ట్రంప్ మోడీ ఊడిగం చేస్తున్నారని ఆయన చెప్పిన మాట జవదాటడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం చైనా దేశంతో పోటీ పడి అభివృద్ధికి వైపు వెళ్ళాల్సిన భారత్ జపాన్ పోలుస్తూ అభివృద్ధి చెందిందని ప్రచారం చేయడం పట్ల ఆయన ఎద్దేవ చేశారు. 146 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో 12కోట్ల జనాభా ఉన్న జపాన్ దేశంలో పోలిక ఏమిటన్నారు. రాష్ట్రంలో తాను అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని గొప్పలు చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు అప్పులు సృష్టిస్తున్నాడు తప్ప మరోకటి సాధించి లేదని విమర్శించారు. జగన్మోహ రెడ్డి 5 సంవత్సరాల పాలనలో 3, 30,000 కోట్లు అప్పులు చేశాడని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 3,47,000 కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ప్రభుత్వం వ్యతిరేఖంగా విదేశాల్లో పుట్టిన కాక్రోచ్ జనతాపార్టీకి లక్షలాది మంది ఫాలోయోర్స్ వచ్చారని దీనిపై ప్రభుత్వం కూడా భయాందోళనకు గురైందన్నారు. యువత- విద్యార్థులు అనుకుంటే సాధించలేదంటూ ఏమి లేదన్నారు. నిత్యనూతన ఆలోచనతో సాగితే మనలోనే నాయకుడు పుడతారన్నారు. కొత్తరకమైన ఆలోచనతో ముందుకు పోతే సమాజంలో మార్పుకు విద్యార్థులు నటుబిగించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శిలు మునెప్ప,లెనిన్ బాబు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ కుమార్ యుగంధర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరరాజు, బద్దెల నాసర్ జి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ షాబీర్ భాష, నాగభూషణం, మస్తాన్, ఫణింద్ర, కోటేశ్వరరావు, చలపతి, సాయికుమార్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా ఆఫీస్ బేరర్స్ రంగస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రమౌళి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 3 :** బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా చంద్రమౌళి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తున్న అన్నం పురుషోత్తం గత నెల 11వ తేదీ నుండి అనారోగ్య కారణాల కారణంగా సెలవు పై వెళ్ళిపోయారు. ఆనాటి నుండి డిప్యూటీ ఎంపీడీవో పోస్ట్ ఖాళీగా ఉంది. బండి ఆత్మకూరు స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు లో డిప్యూటీ ఎంపీడీవో గా ఉన్న చంద్రమౌళిని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పదవీ బాధ్యతలు చేపట్టిన చంద్రమౌళి శుక్రవారం లింగాపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని హరిజనవాడలో ఓవర్ హెడ్ ట్యాంకు సంబంధించి న విద్యుత్ మోటారు కాలిపోయింది. గ్రామాన్ని సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి మోటార్ ను బాగు చేయిస్తామని పేర్కొన్నారు.

**ఇన్చార్జి కార్యదర్శి నియామకంపై భిన్నాభిప్రాయాలు :** బండి ఆత్మకూరులో సచివాలయం వన్ లో ఇంచార్జి కార్యదర్శి నియామకంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ కార్యదర్శిగా పనిచేస్తున్న అక్బర్ పదోన్నతి పై కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంత జుటూరు పంచాయతీ కార్యదర్శి వెంకట చౌడయ్యను బండి ఆత్మకూరు ఇన్చార్జి కార్యదర్శిగా నియమించారు. వెంకట చౌడయ్య స్వగ్రామం బండి ఆత్మకూరు కావడంతో, ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీవో ఎలా నిర్ణయం తీసుకున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇన్చార్జి అయినప్పటికీ సొంత గ్రామంలో పనిచేసేలా అధికారులు నిర్ణయం తీసుకున్న ఆలోచన విధానాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ బృందం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 3 :** నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఈనెలపాడు పార్నపల్లె బండి ఆత్మకూరు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ స్క్వాడ్ ప్రత్యేక బృందం శుక్రవారం విస్తృత తనిఖీలను నిర్వహించారు. తంగడంచ ఫారం ఏడిఏ అరుణ లత, వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి, బండి ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ తో కలిసి తనిఖీలను చేపట్టారు. మండలంలోని అనుపమ ఎంటర్ప్రైజెస్ ప్రశాంతి ఫర్టిలైజర్స్ బండి ఆత్మకూరులోని ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్, ఓంకారేశ్వర సంత జుటూరు, దుర్గ భవాని ఫర్టిలైజర్స్ నందు తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా అధికారుల బృందం యూరియా డిఏపీ నిల్వలను పరిశీలించారు. ఏపీ ఏ ఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్న తీరును కూడా పరిశీలించారు. డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఫిజికల్ బ్యాలెన్స్ ( అసలు నిల్వలు ) డి బి టీ రికార్డులను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ యజమానులు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సేవలు అందించాలని డీలర్లకు స్పష్టం చేశారు. ఫర్టిలైజర్ యజమానులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే రైతులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య కూడా పాల్గొన్నారు.



# పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో షరతులు లేని సవరణలు చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి.

## మాజీ ఎమ్మెల్యే కె . రామకృష్ణ




**కర్నూల్ సిటీ నంది పత్రిక** రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించేందుకు ఉద్దేశించి 2023 లో పార్లమెంట్లో ఆమోదం పొందిన నారి శక్తి వందన్ అధినీయం 2023 (ఎన్ యస్ వి ఏ 2023)బిల్లుని ప్రవేశపెట్టి చట్టరూపంలో అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి . భారతి అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కే రామకృష్ణ మాట్లాడుతూ ఎన్ యస్ వి ఏ 2023 చట్టం అమలు కోసం 'జనగణన (సెన్సస్)' మరియు 'నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)' అనే రెండు షరతులతో ఆమోదించబడింది. దీని అర్థం జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయినప్పుడు మాత్రమే ఎన్ యస్ వి ఏ అమలు చేయబడుతుంది ఈ ప్రక్రియ వలన మహిళా రిసర్వేషన్ నిరవధికంగా ఆలస్యమవుతుందని, ఎన్ యస్ వి ఏ తో జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడం అనవసరమని, దశాబ్దాలుగా దీని కోసం పోరాడుతున్న భారతీయ మహిళలకు ఇది ఖచ్చితంగా అన్యాయం చేస్తుందని "భారా మహిళా సమాఖ్య ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ సంస్థ భావిస్తుందని. జనాభాలో దాదాపు సగభాగంగా ఉన్న మహిళలను పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల వంటి నిర్ణయాధికార సంస్థలకు దూరంగా ఉంచడం వల్ల ప్రజాస్వామ్యం అర్థరహితంగా మారుతుంది. కాబట్టి రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో ఎన్ యస్ వి ఏ నుండి జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజనను వేరు చేస్తూ (డి -లింక్ ) సవరణ చేసి, ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్. గిడ్డమ్మ పి . శ్రావణి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ నేత్రిత్వంలోని బిజెపి ప్రభుత్వం మనువాద ఆలోచన విధానంలో మహిళలను వంటిటి కుదేలుగా మారుస్తూ చట్టసభలకు మహిళలను దూరం చేసే విధంగా నియోజకవర్గ పునర్విభజన, జనగణన ప్రక్రియకు ముడి పెడుతూ మహిళా రిజెర్వేషన్ బిల్లును నీరుగార్చే కుటిల ప్రయత్నాలను తిప్పి కొడుతూ వారికీ వంతపాడుతూ వస్తున్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తరపున తగిన బుద్ధి చెప్తాం అని అన్నారు. మహిళలతో సంతకాలు సేకరణ చేసి ఈ సంతకాలను రాష్ట్రపతికి దేశ ప్రధానమంత్రి కి పంపుతామని పెద్ద సంఖ్యలో మహిళలతో సంతకాలు సేకరించడం జరిగినది వారన్నారు ఈ కార్యక్రమంలో నగర నాయకులు పావని ఆశాభోగం సోఫియా ధనలక్ష్మి దేవి బాయ్ ఏపీ మహిళా సమాక్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# న్యాయవాదులకు తక్షణమే రక్షణ చట్టం అమలు చేయాలి

## జిల్లా కోర్టు ఎదుట నిరసన ఐ ఏ ఎల్ డిమాండ్




**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర వ్యాప్తంగా పిలుపుమేరకు కర్నూల్ లో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్ ) ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది .దీనికి ముఖ్యఅతిథిగా కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. చంద్రుడు, ప్రధాన కార్యదర్శి సి .మహేశ్వర్ రెడ్డి భారత న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్ .కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బిఎస్. రవికాంత్ ప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలుపరచాలని న్యాయవాదులతో కలుపుకొని పెద్ద ఎత్తున జిల్లా కోర్టు ఎదుట నిరసన చేపట్టడం జరిగింది. ఇతర రాష్ట్రాల న్యాయవాదులకు చట్టం తీసుకొని వచ్చిన ఘనత ఆ రాష్ట్రాలకు దక్కింది మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చురువ తో న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులను కలుపుకొని పెద్ద ఎత్తున కార్యచరణ ప్రకటిస్తామన్నారు. అనంతరం న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మరియు హెల్త్ స్కీమ్, జూనియర్ న్యాయవాదులకు పదివేల రూపాయలు టైఫాయిడ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని వారు ప్రభుత్వానికి విన్నవించారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఓంకార్, కావెళ్ల రామకృష్ణారెడ్డి, భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్ )కోశాధికారి పి. దస్తగిరి, బారాసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ ప్రభాకర్ , ఐ ఏ ఎల్ నాయకులు నరసరావు, నరసింహారాజు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు సత్తర్ల రాజేష్, వి. రవికుమార్, రాజేంద్ర,, ఈరన్న, దేవిడ్, జగదీష్, పాపారావు, తిరుపతయ్య, త్యాగరాజు, చంద్రప్ప, కుమార్, డివిసి మెంబర్ మద్దిలేటి, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్‌లో జాప్యం తగదు

## 'ఎస్ఐఆర్' ప్రక్రియలో రోజువారీ లక్ష్యాలను పెంచుకోవాలి

## కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా స్వీకరించిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బీఎల్‌వోలను ఆదేశించారు. శుక్రవారం ఆయన 17వ పోలింగ్ కేంద్రం పరిధిలోని అశోక్‌నగర్ కే.సీ. కెనాల్ బండ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ గడువు సమీపిస్తున్నందున ఎలాంటి జాప్యానికి తావులేకుండా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్వీకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పెండింగ్‌లో ఉంచకుండా, ఓటరు వద్దే డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలు ఉంటే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏల సహకారంతో సంబంధిత ఓటర్లను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలన్నారు. ప్రతి బీఎల్‌వో రోజువారీ లక్ష్యాలను పెంచుకుని, జూలై 14 గడువుకు ముందే ఎన్యూమరేషన్‌తో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తిచేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు.



# బేతంచెర్లలో అంబేడ్కర్ భవనం ను మంజూరు చేయాలి....

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు దళిత సంఘాల వినతి.

**బేతంచర్ల జులై 3 (నంది పత్రిక ).** బేతంచెర్ల మండల కేంద్రమైన బేతంచెర్లపట్టణంలో ఎస్సీ జనాభాకు అనుగుణంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు.దళిత సంఘాల నాయకుడు మద్దిలేటి మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం గతంలో బేతంచెర్ల మండల తహసీల్దార్ కు, కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చి విన్నవించుకున్నామన్నారు.

అయినప్పటికీ, ఇప్పటి వరకు భవనాన్ని మంజూరు చేయలేదని, కనీసం నిర్మాణానికి స్థలం కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే అంబేద్కర్ భవనాన్ని వెంటనే మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు కోరారు.



# అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు.



**రుద్రవరం ప్రతినిధి జులై 03 (నంది పత్రిక):** వ్యవసాయ రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు చెన్నయ్య, నియోజకవర్గ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు విజయ శేఖర్ , వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలమూరు, రుద్రవరం గ్రామంలోని ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు నిలువ ఉంచిన స్టాక్ ను, రికార్డులు బిల్ బుక్స్ లను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ , బిల్ బుక్స్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్ నుంచి రైతులకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులను పంపిణీ చేయాలని డీలర్స్ కి తెలియజేయడం జరిగిందన్నారు. మండలంలో వ్యవసాయ రైతులకు సరిపడా ఎరువులు నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఎరువులను డీలర్లు రైతులకు అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు, హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రావణి పాల్గొన్నారు.

# బనగానపల్లె డిపోలో బస్సు సర్వీసులు పెంచాలి

**ప్రయాణికులకు సరిపడా బస్సు లేక డ్రైవర్ల పై ప్రయాణికుల దాడులు**

**డిపో మేనేజర్ అలసత్వం వల్ల ఆర్టీసీ కార్మికులకు ఇబ్బందులు.... సీపీఐ**




**బనగానపల్లె జులై 3నందిపత్రిక** బనగానపల్లె డిపోలో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో డ్రైవర్లు కండక్టర్స్ ప్రయాణికులచే దాడులకు గురవుతున్నారు. ఇన్ని జరుగుతున్న డిపో మేనేజర్ ఈ సమస్యలపై దృష్టి సారించడం లేదని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య అన్నారు. శుక్రవారం బనగానపల్లె లొని సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు కళాశాలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం డిపోలో సొంత బస్సులు 46 ఉండగా అద్దె బస్సులు 15 ఉన్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ బస్సు ఎక్కడ సరిపోవు బనగానపల్లి నుంచి నంద్యాలకు వెళ్లాలంటే మినిమం గంటసేపు ప్రయాణికుడు ఎదురు చూడాల్సి వస్తుంది తర్వాత సీట్లు లేక నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుంది . ఆరోగ్యం బాగా లేనివారు బస్సులో ప్రయాణం చేసే పరిస్థితి లేదు . ఇప్పటికైనా డిపో మేనేజర్ తన నిర్లక్ష్యం వీడి బస్సు సర్వీసులు పెంచి ప్రయాణికులకు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. లేనియెడల విద్యార్థి సంఘాలను ప్రజాసంఘాలను విద్యార్థులను ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు శివ నాగయ్య సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





**,ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 3 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'గ్రీవెన్స్' కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను కలిసి వారి సాధకబాధలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుమారు 75 వరకు అర్జీలు వచ్చాయని వీటిలో ప్రధానంగా నూతన గృహాలు, ఇళ్ల పట్టాలు మరియు పింఛన్ల మంజూరుకు సంబంధించిన విన్నపాలే ఎక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అర్జీదారులు ఇచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే మన ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.

# భావప్రకటన స్వేచ్ఛ అంటే బూతుల లైసెన్స్ కాదు: కందుల దుర్గేశ

"సోషల్ మీడియాలో భావప్రకటన స్వేచ్ఛ ఉంది కదా అని హద్దులు దాటి ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు.. అది బూతులు తిట్టడానికి ఇచ్చిన లైసెన్స్ కాదు" అని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సామాజిక మాధ్యమాల్లో సాగుతున్న అసభ్యకర పోస్టులు, వ్యక్తిగత దూషణలు, తప్పుడు ప్రచారాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను దుర్వినియోగం చేస్తూ సమాజ వాతావరణాన్ని పాడుచేసే వారిపై చట్టం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో కొందరు కావాలనే పద్ధతి ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌ను రాజకీయంగా బలహీనపరిస్తే, తద్వారా కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయవచ్చునే కుట్రపూరిత వ్యూహంతో వైసీపీ సోషల్ మీడియా వింగ్ వ్యవహరిస్తోందని విమర్శించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలకు బనగానపల్లె విద్యార్థులు ఎంపిక



**బనగానపల్లె, జూలై 3నందిపత్రిక :** కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జూన్ 28వ తేదీ తిరుపతిలోని శ్రీ గాంధం శ్రీధర కృష్ణారెడ్డి భవన్, బాత్రిపేటలో నిర్వహించిన 6వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ మరియు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ సెలెక్షన్స్ 2026 పోటీలలో బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వందలాది మంది కరాటే పోటీదారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల ఆధారంగా ఆగస్టు 7, 8, 9 తేదీలలో పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న కేఏఐ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 కు ఆంధ్రప్రదేశ్ జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 12 మంది వ్యక్తిగత విభాగంలో మరియు ఒక జూనియర్ టీమ్ కటా విభాగంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషంగా స్పోర్ట్స్ అకాడమీ తెలిపింది.

**జాతీయ స్థాయికి ఎంపికైన విజేతలు** కటా విభాగంలో కె. సాయి చరణ్ తేజ జూనియర్స్ (1617 సంవత్సరాలు) స్వర్ణ పతకం, కుమిటే విభాగంలో ఎన్. నిహార ( 89 సంవత్సరాలు) (–25 కేజీ) స్వర్ణ పతకం, ఎ. శ్రీ తేజు 89 సంవత్సరాలు (+25 కేజీ) స్వర్ణ పతకం, డి. శ్రీ దీత్య 1011 సంవత్సరాలు (+30 కేజీ) స్వర్ణ పతకం, ఎం. హేమలత 1213 సంవత్సరాలు (–37 కేజీ) స్వర్ణ పతకం, ఎ. నాగ సాత్విక్ శర్మ 89 సంవత్సరాలు (–25 కేజీ) స్వర్ణ పతకం, టి. కృష్ణ మోహన్ 1011 సంవత్సరాలు (–25 కేజీ) స్వర్ణ పతకం, డి. యశ్వంత్ 1011 సంవత్సరాలు (+30 కేజీ) స్వర్ణ పతకం, టి. తారక 1213 సంవత్సరాలు (–40 కేజీ) స్వర్ణ పతకం, ఎన్. సాయి రితేష్ 1213 సంవత్సరాలు (+55 కేజీ) స్వర్ణ పతకం, ఈ. నాగ తారక్ రామ్ గౌడ్ 1213 సంవత్సరాలు (–45 కేజీ) స్వర్ణ పతకం, కె. సాయి చరణ్ తేజ 1617 సంవత్సరాలు (–55 కేజీ) స్వర్ణ పతకం సాధించారు. టీమ్ కటా జూనియర్స్ 1617 సంవత్సరాలు విభాగంలో కె. సాయి చరణ్ తేజ, ఈ. నాగ తారక్ రామ్ గౌడ్, పి.వి. మహీధర్ స్వర్ణ పతకం మరియు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. టీమ్ కటా 1213 సంవత్సరాలు (యూత్) విభాగంలో ఎన్. సాయి రితేష్, ఎస్.ఎం.డి. ముజామిల్, టి. తారక స్వర్ణ పతకం, 1415 సంవత్సరాలు (క్యాడెట్స్) విభాగంలో సి.హెచ్. మనోరంజిత్, ఎ. మహీధర్, ఎ. ధనుష్ కాంస్య పతకం, 1011 సంవత్సరాలు (సబ్ జూనియర్స్) విభాగంలో డి. యశ్వంత్, ఎ. నాగ సాత్విక్ శర్మ, టి. కృష్ణ మోహన్ కాంస్య పతకం, 1011 సంవత్సరాలు (సబ్ జూనియర్స్ బాలికలు విభాగంలో డి. శ్రీ దీత్య, ఎన్. నిహార, ఎ. శ్రీ తేజు కాంస్య పతకం, కటా విభాగం విభాగంలో ఎన్. నిహార కాంస్య పతకం, డి. శ్రీ దీత్య రజత పతకం, కె. గురు దక్షిత్ రజత పతకం సాధించారు. కుమిటే విభాగంలో కె. గురు దక్షిత్ (–20 కేజీ)రజత పతకం కె. శ్రీనివాస కార్తీక్ (–52 కేజీ, క్యాడెట్స్) రజత పతకం, పి.వి. మహీధర్ (–52 కేజీ, క్యాడెట్స్) కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ సంస్కృతి యోజన, బనగానపల్లె అధ్యక్షులు ఎం. సూర్య వంశీ, వైస్ ప్రెసిడెంట్ ఎన్. తమీమ్ రాజా, ట్రెజరర్ ఎం. చైతన్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ డి. నాగేంద్ర బాబు, ఈసీ సభ్యులు డి. హరీష్, ఎం. అనిల్ కుమార్ జాతీయ స్థాయికి ఎంపికైన జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు, బనగానపల్లెకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు క్రీడాకారులను అభినందిస్తూ, కరాటే ఉత్తమ ఆత్మరక్షణ క్రీడ అని, ప్రతి విద్యార్థి కరాటేను నేర్చుకోవాలని సూచించారు. అలాగే స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల విజయవంతమైన నిర్వహణలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా. కోలా ప్రతాప్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెన్షి ఎం. విజయ్, రిఫరీ కమిషన్ చైర్మన్ డి. కళ్యాణ్ బాబు, జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన శిక్షకులు సెన్సై డి. కళ్యాణ్ బాబు మాట్లాడుతూ, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు పశ్చిమ బెంగాల్‌లో జరిగే జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్‌కు పతకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మాన మహోత్సవం




**మద్రిపాడు జులై 3నంది పత్రిక :** బూదవాడ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాలువ సుందర్ రామిరెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా,అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి మాట్లాడుతూ 34 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని ఎంతో సంతృప్తిగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని వారి సేవలను ఘనంగా కొనియాడారు.అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై సన్మాన కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిలాని,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,బ్రాహ్మణపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు,చిలకపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారుతీ కేశవరెడ్డి,కంప సముద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి,బి.వి.ఎస్.ఆర్ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి,ఏపీ జేఏసీ జనరల్ సెక్రెటరీ సురేంద్ర రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు బంకా సుబ్బారెడ్డి,బూదవాడ పంచాయతీ ఉపసర్పంచ్ సిరిగిరి ఈశ్వర్ రెడ్డి,ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ ఆంజనేయ రెడ్డి,కంప సముద్రం గ్రామానికి చెందిన కాంతా రెడ్డి,బ్రాహ్మణపల్లి వెంకటేశ్వర రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,కిరణ్ రెడ్డి,రాజేంద్ర కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు,రమాదేవి,మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థులు,గ్రామస్తులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పుణే హత్య కేసులో కొత్త ట్విస్ట్.. నిందితుడి గురించి మేనమామ కీలక వ్యాఖ్యలు

పూణెలో సంచలనం సృష్టించిన వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ హత్య కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. హత్యకు ముందు నిందితులు ఆన్‌లైన్‌లో సమాచారం వెతకడమే కాకుండా, నేరం ఎలా చేయాలో రిహార్సల్ కూడా చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది. మరోవైపు, ఈ కేసులోని ప్రధాన నిందితుడు చేతన్ చౌదరి చాలా మంచివాడని, అతడిపై వస్తున్న ఆరోపణలు నమ్మశక్యంగా లేవని అతడి మేనమామ ఉదారం చౌదరి అన్నారు. ఈ కేసు వివరాలను ఉదారం చౌదరి శుక్రవారం మీడియాతో పంచుకున్నారు. "చేతన్ చాలా నిజాయతీ గల కుర్రాడు. సరళమైన స్వభావంతో, ఎప్పుడూ నవ్వుతూ అందరితో స్నేహంగా ఉంటాడు. అతను ఏ అమ్మాయితోనైనా సన్నిహితంగా ఉండటం నేను ఎప్పుడూ చూడలేదు. మా కుటుంబానికి ఇది పెద్ద దిగ్భ్రాంతి కలిగించింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో కొత్తపేట, ఎన్ఆర్ పేట, సాయిబాబా సంజీవ్ నగర్, పాతబస్తీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పారిశుద్ధ్య పనులను కమిషనర్ చల్లా ఓబులేసు పరిశీలించారు. అనంతరం ఆనంద్ టాకీస్ వద్ద కేసి కెనాల్ బ్రిడ్జిని పరిశీలించి, ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈ క్రిష్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై పదోన్నతి పొందిన ఆరుగురు ఏఎస్సైలు.

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పదోన్నతి పొందిన పోలీసు అధికారులు.**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఏఎస్సైలు ఎస్సైలు లు గా పదోన్నతి పొందారు.

**పదోన్నతి పొందిన ఎస్సైలు:** షబ్బీర్ అహ్మద్, శ్యామసుందర్, ఆనంద్, ఉస్మాన్ బాషా, అబ్దుల్ కరీం, ఫైజుల్లా ఖాన్ లు కలిసి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందనలు తెలియజేశారు.పదోన్నతితో బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# క్షేత్రస్థాయిలో పంట నమోదు ప్రక్రియ.

**మండల వ్యవసాయ అధికారి బీవీజి సుధాకర్.**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మండలంలోని ధనాపురం గ్రామంలో ఈరోజు మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ పంట నమోదు (క్రాప్ బుకింగ్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, వేరుశెనగ, మొక్కజొన్న, కంది, జొన్న, సజ్జ తదితర పంటలను సాగు చేసిన ప్రతి రైతు తమ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు పూర్తయిన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు అందించే సహాయ చర్యలు, పంటల ఆధారిత ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు సరైన వివరాలతో పంట నమోదు చేయించుకోవాలని, సాగు చేసిన పంట, విస్తీర్ణం, సర్వే నంబర్ తదితర వివరాలు ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.సతీష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు నలిని, ఎంపీఈఓ అయ్యన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయండి.

**ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 3 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని రైల్వే కాలనీ, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవర( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పరిశీలించారు. మీకు ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చారా? అని అడిగి తెలుసుకున్నారు. మీకు అందిన ఫారాలను వీలైనంత త్వరగా పూర్తి మా సిబ్బందికి ఇచ్చి సహకరించాలని తెలిపారు. ప్రజలకు ఓటర్ల సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సర్వే నిర్వహణ, ఫారాల పంపిణీ, ఓటర్ల నమోదు ప్రక్రియపై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడిటి సుధాకర్ నాయక్, జ్ఞాన కుమార్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హరిమోహన్, బూత్ లెవెల్ అధికారులు, ఉన్నారు.

# సొసైటీలో ఉన్న ఎరువులను పంపిణీ చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి వెంకట్ శివుడు యాదవ్**

**కొత్తపల్లి – నంది పత్రిక :** నాగంపల్లి సహకార సొసైటీ సంఘంలో నిల్వ ఉన్న ఎరువులను పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఉమారాణినీ కలిసి వినతి పత్రాన్ని అందించారు అనంతరం మాట్లాడుతూ నాంపల్లి సొసైటీలో 26.06.2026న వచ్చిన డిఐపి, యూరియా, ఎరువులను సొసైటీ లో అన్లోడ్ చేశారు. వారం రోజులు అవుతున్న సొసైటీలో నిల్వ ఉన్న ఎరువులను పంపిణీ చేయలేదని అన్నారు మండల ప్రజలు పొలం పనులు విడిచిపెట్టుకొని సొసైటీ చుట్టూ ఎరువుల కోసం పడికాపు కాస్తున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదు ఇప్పటికే రైతులు వర్షాలు పడక మొక్కజొన్న, పత్తి, వరి పంటలు, వర్షం లేక మొలకలు ఎండిపోతున్నాయి. అలాంటి సమయంలో కూడా ఎరువులు పంపిణీ చేయకుండా నిలువ ఉంచడం చాలా బాధాకరం తక్షణమే ఎరువులు రైతులకు పంపిణీ చేయాలని సిపిఐ నాయకులు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంజీవులు, ఏసేపు, భీమ లింగం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## కోచింగ్ సంస్థలు తప్పనిసరిగా సి.ఐ.ఆర్.యం.ఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో కోచింగ్ సంస్థల నియంత్రణ మరియు పర్యవేక్షణ కోసం రూపొందించిన సి.ఐ.ఆర్.యం.ఎస్ (కోచింగ్ ఇన్స్టిట్యూటషన్స్ రెగ్యులేషన్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్) వెబ్ పోర్టల్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని అర్హత కలిగిన కోచింగ్, ట్యూషన్ సంస్థలు తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డి.ఎల్.యం.సి) ఆధ్వర్యంలో కోచింగ్ సంస్థల నమోదుతో పాటు పర్యవేక్షణ ప్రక్రియ చేపట్టబడుతుందని పేర్కొన్నారు. 50 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న కోచింగ్, ట్యూషన్, విద్యా మార్గదర్శకత్వం, క్రీడలు, నృత్యం, సంగీతం, నాటకం, కళలు మరియు ఇతర సృజనాత్మక శిక్షణా కేంద్రాలు తప్పనిసరిగా సి.ఐ.ఆర్.యం.ఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న కోచింగ్ సెంటర్ల నమోదు చివరి తేదీ: 30 సెప్టెంబర్ 2026 అని కలెక్టర్ తెలిపారు. పోర్టల్ ద్వారా జారీ చేసే నమోదు ధ్రువీకరణ పత్రం మూడు సంవత్సరాల పాటు చెల్లుబాటు అవుతుందని, దరఖాస్తులో పేర్కొన్న ప్రాంగణంలో మాత్రమే సంస్థ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కోచింగ్ సంస్థల్లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని కోచింగ్ సంస్థల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా సి.ఐ.ఆర్.యం.ఎస్ వెబ్ పోర్టల్‌లో నమోదు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం దేవస్థానంలో భారీగా విరాళం

**శ్రీశైలం జులై 03(నంది పత్రిక)** శ్రీ పి.వి. రమణమ్మ, గుంటూరు వారు (03.07.2026) పిట్టల సాంబయ్య గారి పేరున అన్నప్రసాదవితరణ పథకానికి రూ. 5,00,000/-లు విరాళాన్ని మరియు పిట్టల సుధాకరు గారి పేరు మీద గో సంరక్షణ పథకానికి రూ. 5,00,000/-లను విరాళంగా అందజేశారు. ఈ రెండు పథకాలకు సంబంధించిన విరాళాల మొత్తం రూ.10,00,000/-లు పర్యవేక్షకులు కె.శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



## బస్సు సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలంటూ మంత్రికి విద్యార్థుల అభ్యర్థన



**మర్రిపాడు జులై 3నంది పత్రిక :** చుంచులూరు,పడమటి నాయుడుపల్లి పంచాయతీల నుండి నందవరం మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం గతంలో ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి రద్దు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడటమే కాకుండా,ప్రైవేటు వాహనాలపై అధిక వ్యయం భరించాల్సి వస్తోందని,కొంతమంది విద్యార్థులు చదువుకు కూడా దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పొద్దుటూరు నుంచి నెల్లూరుకు వెళ్తూ మార్గమధ్యంలో మర్రిపాడు వద్ద కొద్దిసేపు ఆగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు కలిసి బస్సు సౌకర్యాన్ని తక్షణమే పునరుద్ధరించాలని అభ్యర్థిస్తూ వినతిపత్రం అందజేశారు.విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు.విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలి






## అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని గిరిజన సంక్షేమ, బీసీ, సాంఘిక , మైనారిటీ సంక్షేమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థుల ప్రవేశాలు, సీట్ల భర్తీ, ఖాళీలు, అదనపు ప్రవేశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రవేశాలు కల్పించాలని కలెక్టర్ సంబంధిత సంక్షేమ అధికారులను ఆదేశించారు. గిరిజన, బీసీ, సాంఘిక, గురుకులం, మైనార్టీ తదితర సంక్షేమ పాఠశాలల్లో మంజూరైన సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, అదనంగా చేరిన విద్యార్థులు, ఖాళీల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. అధిక ప్రవేశాలు ఉన్న హాస్టళ్లు, తక్కువ ప్రవేశాలు ఉన్న హాస్టళ్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చోట సీట్ల సర్దుబాటు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అన్ని శాఖల అధికారులు పరస్పరం సమీక్షించుకుని, వచ్చే వారం సమావేశం నాటికి ఖాళీల భర్తీ ప్రక్రియలో గణనీయమైన పురోగతి సాధించాలన్నారు. అదనపు మరుగుదొడ్లు, పారిశుద్ధ్య పనులు సహా అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేసి విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. విద్యాసంస్థలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, చేపట్టిన మరమ్మతులు, కొత్తగా ఏర్పాటు చేసిన వసతుల గురించి స్పష్టంగా వివరించి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో పురోగతి తీసుకొని రావాలన్నారు.ఈ సమావేశంలో సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణం..



**చాగలమర్రి జూలై 3 నంది పత్రిక** మండల పరిధిలోని మూడు రాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ పూజలు నిర్వహించారు. కళ్యాణానికి విశిష్ట దాతలైన దూదేకుల రఫీ సతీమణి సుమలత కుమార్తెలు రిషిక అన్విక కుటుంబ సభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. ఉభయ దాతలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు చిన్న ఓబుల్ రెడ్డి, పద్మావతి, రామేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం.. జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు



**చాగలమర్రి జులై 3 నంది పత్రిక** అధిక ధరలకు, యూరియా, పురుగుమందులను రైతులకు విక్రయించిన షాపు యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుని దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు, ప్రత్యేక తనిఖీ బృంద సభ్యుడు చెన్నయ్య శుక్రవారం దుకాణ దారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా చాగలమర్రిలోని గురుదత్త ఆగ్రో కెమికల్స్ ఎరువుల దుకాణం, మరికొన్ని దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్, మే, జూన్ నెలలో అధిక యూరియా అమ్మకాలు జరిపిన ఎరువుల దుకాణాలపై ఎరువుల లైసెన్సు రద్దు చేయడం జరిగిందన్నారు. స్టాకు రికార్డులకు బిల్లులను సరిపోల్చి క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. దుకాణాలపై ఏమైనా ఫిర్యాదులు వస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. శాస్త్రవేత్తల సిఫారసుల మేరకు ప్రభుత్వం ఏపీ ఐఎంఎస్ అప్లికేషన్ ద్వారా ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుంది కనుక రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తనిఖీ బృందంలో ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్, నంద్యాల టెక్నికల్ వ్యవసాయ అధికారి శశిధర్, చాగలమర్రి మండల వ్యవసాయ శాఖ అధికారి రంగా నేతాజీ వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రజల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యం, బ్యాంకు రుణాలు వేగవంతం చేయాలి



**కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రుణం అందించండి.**

**జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలి.**

**జిల్లాలో తలసరి ఆదాయాన్ని రెండు నుండి మూడు లక్షలకు పెంచడమే లక్ష్యం.**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు అందాలని, ముఖ్యంగా బలహీన వర్గాలు, రైతులు మరియు మహిళా సంఘాలకు రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్.డి.ఎం), వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజల తలసరి ఆదాయాన్ని ప్రస్తుతమున్న రూ. 2 లక్షల నుండి రూ.3 లక్షలకు పెంచడమే ఈ ఏడాది తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో బ్యాంకర్ల సహకారం అత్యంత కీలకమని, గడువు లోపల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

**సమీక్షలోని ముఖ్యాంశాలు:** గడువుల విధింపు: వివిధ ప్రభుత్వ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను జూలై 10 మరియు ఈ నెల ఆఖరిలోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, ఏపిజిబి, ఎస్.బి.ఐ బ్యాంకులు తమ పరిధిలోని దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని పేర్కొన్నారు. చిన్న రుణాలకు సిబిల్ (సిబిల్) నిబంధనలపై అసంతృప్తి: లైవ్‌స్టాక్ (పశుసంవర్ధక), వ్యవసాయం తదితర రంగాల్లో రూ. 1 – 2 లక్షల వంటి చిన్న రుణాలకు కూడా బ్యాంకర్లు సిబిల్ స్కోర్ నిబంధనలను కఠినంగా అమలు చేయడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న వెనుకబడిన ప్రాంతాలలో, వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన పేద ప్రజల పట్ల బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించి, నిబంధనలలో అవసరమైన సడలింపులు (కూలింగ్ పీరియడ్) ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు సంయుక్త బాధ్యత సంఘాల (జాయింట్ లయబిలిటీ గ్రూప్స్) ద్వారా రుణాలు: కౌలు రైతులకు (సిసిఆర్‌సి కార్డు దారులు) మరియు స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) మహిళలకు రుణాల పంపిణీపై సుదీర్ఘంగా చర్చించారు. ఒకే భూమిపై భూయజమాని, కౌలు రైతు ఇద్దరికీ సాంకేతికంగా రుణాలు ఇవ్వడంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలతో కౌలు రైతుల జాయింట్ లయబిలిటీ గ్రూపులను (జె.ఎల్.జి) ఏర్పాటు చేసి, జూలై 15 లోగా అర్హులకు రుణాలు అందేలా చూడాలని డిఆర్డిఎ, మెప్మా అధికారులను ఆదేశించారు. మత్స్యకార రంగానికి చేయూత: ఈ ఏడాది జిల్లాలో మత్స్య సంపద పెంపకానికి (137 లక్షల స్పాన్ రేరింగ్) పెద్ద ఎత్తున టార్గెట్ నిర్దేశించుకున్నామని, కావున ఫిషరీస్ కార్డ్స్ ఉన్న వారందరికీ తగినన్ని రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, అలా చేరుకున్న బ్యాంకులకు ప్రభుత్వ నిధుల డిపాజిట్లు రూపంలో ప్రోత్సహిస్తామని కలెక్టర్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి హేమంత్ కుమార్, ఏపీఎంఐపి పిడి సుధాకర్ మరియు వివిధ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## పసిడి మళ్లీ పరుగు.. రూ.1.50 లక్షల మార్కు దాటిన బంగారం

గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మళ్లీ ఒక్కసారిగా పుంజుకున్నాయి. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.3,300 మేర పెరిగి రూ.1,50,800కి చేరింది. దీంతో పసిడి ధర మరోసారి కీలకమైన రూ.1.50 లక్షల మార్కును దాటింది. అంతకుముందు రోజు ఈ ధర రూ.1,47,500 వద్ద ముగిసింది. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండి ధర రూ.5,000 వృద్ధి చెంది రూ.2,45,000కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల ధోరణులు దేశీయ ధరలపై ప్రభావం చూపాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను దూకుడుగా పెంచకపోవచ్చనే అంచనాలు బలపడటంతో, పెట్టుబడిదారుల తిరిగి పసిడి వైపు మొగ్గుచూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 57 డాలర్లు పెరిగి 4,181 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గత కొన్ని వారాలుగా బంగారం ధరలు గరిష్ఠ స్థాయిల నుంచి దాదాపు 10 శాతం మేర తగ్గిన విషయం తెలిసిందే. దీంతో కొందరు పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు, మరికొందరు ధరలు ఇంకా తగ్గుతాయనే అంచనాలతో విక్రయాలకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే, అమెరికాలో ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తోందన్న సంకేతాలతో పాటు డాలర్ బలహీనపడటం వంటి అంశాలు పసిడి ధరలకు మళ్లీ ఊతమిచ్చాయి. ఫలితంగా సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారానికి డిమాండ్ పెరిగింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# కడప ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణకు రంగం సిద్ధం

**రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నం**

**సాకారం దిశగా అడుగులు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు**

**ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 03 ( నంది పత్రిక )** రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మళ్ళీ మార్గం సుగమమైందని . జమ్మలమడుగులో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసిందని . జులై 3న అనగా ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ పనులను అధికారికంగా పునఃప్రారంభించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు ఈ సందర్భంగా స్థానిక నంద్యాల మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జేఎస్‌డబ్ల్యూ సంస్థతో కలిసి ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని . రెండు దశల్లో రూ.16,350 కోట్ల పెట్టుబడితో (మొదటి దశ రూ. 4,500 కోట్లు, రెండో దశ రూ. 11,850 కోట్లు) ఈ కర్మాగారాన్ని నిర్మిస్తున్నామని . రెండు దశలు పూర్తయితే 2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి జరగడమే కాకుండా, లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. పర్యావరణ హితమైన 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని. సంప్రదాయ బొగ్గు ఆధారిత పద్ధతికి బదులుగా, పునరుత్పాదక ఇంధనంతో పనిచేసే 'స్క్రాప్ ఆధారిత ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్' సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నార. ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన 1,100 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, గండికోట నుంచి 2 టీఎంసీ ల నీరు, 40 కోట్లతో 12 కి.మీ మేర 4 లైన్ల రోడ్డు, ముద్దనూరు నుంచి రైల్వే లైన్ అనుసంధానం, మరియు విద్యుత్ సబ్ స్టేషన్ల వంటి భారీ మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు . 2028 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



పనిచేస్తుందన్నారు . గత ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ పేరుతో కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందని, కనీస పనులు కూడా చేపట్టలేదు అన్నారు . మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పి, ఐదేళ్లయినా అంగుళం పనులు ముందుకు సాగలేదని, పైగా అక్రమ మైనింగ్ మరియు నిధుల మళ్లింపుతో రాయలసీమ ప్రజల ఆశలను దెబ్బతీశారని అన్నారు . కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ చొరవతో, కడప జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానికంగా పారిశ్రామికీకరణ వేగవంతం కానుందని తెలిపారు

# పార్కుల నిర్వహణ నిబంధనలు కట్టుదిట్టం

**అనుమతి లేకుండా పార్కుల**

**నిర్వహణకు కుదరదు**

**కట్టడాలు, వాణిజ్య కార్యకలాపాలు,**

**మార్పుచేర్పులు సహించం**

**పార్కుల నిర్వహణకు ఆసక్తి ఉన్న**

**అసోసియేషన్స్ సంప్రదించాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్**

**చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని పార్కుల నిర్వహణలో పారదర్శకత, నాణ్యత, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో పార్కుల విభాగ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని పార్కులు ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. అందువల్ల పార్కులను ఇష్టానుసారంగా నిర్వహించడం, వాటి స్వరూపాన్ని మార్చడం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే పార్కుల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన అపార్ట్మెంట్ అసోసియేషన్లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు తదితర నిర్వాహకులు తప్పనిసరిగా నగరపాలక సంస్థలో వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేసి అనుమతి పొందాలని సూచించారు. అలాగే కొత్తగా పార్కుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు, సంఘాలు కూడా నగరపాలక సంస్థను సంప్రదించాలని కోరారు. పార్కుల్లో ఎలాంటి శాశ్వత లేదా తాత్కాలిక కట్టడాలు నిర్మించడం, సమావేశాలు, శుభకార్యాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం, పార్కు స్వరూపంలో మార్పులు చేయడం, అనుమతి లేకుండా పెయింటింగ్‌లు వేయడం, మొక్కలను తొలగించడం, ప్రజల వినియోగానికి ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే నిర్వాహకులపై కఠిన చర్యలు



తీసుకోవడంతో పాటు, వారికి అప్పగించిన పార్కుల నిర్వహణ బాధ్యతలను వెంటనే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పార్కుల నిర్వహణలో భాగస్వామ్యమయ్యే ప్రతి సంఘం నగరపాలక సంస్థ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత ఒప్పందం, అనుమతులను పూర్తి చేసుకోవాలని సూచించారు. నగరంలోని ప్రతి పార్కు పరిశుభ్రంగా, పచ్చదనంతో, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, హార్టికల్చర్ ఏడీ ప్రతాప్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బనగానపల్లె లో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



**బనగానపల్లె జులై 3నందిపత్రిక** రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశానుసారం శుక్రవారం వ్యవసాయధికారులు బనగానపల్లె పట్టణం లోని ఫర్టిలైజర్ షాప్స్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో సీతారామ ఫర్టిలైజర్స్, సత్యం కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వెంకట గిడ్డాంజనేయ ఫర్టిలైజర్స్ మన గ్రోమోర్ సెంటర్ లో తనిఖీ చేశారు.తనిఖీ తంగడంచ ఫామ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీమతి అరుణలత, మరియు సి అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి మరియు మండల వ్యవసాయ అధికారి బనగానపల్లి మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలో( ఏప్రిల్ నుండి జూన్) కంటే కూడా ఎక్కువ అమ్మకాలు నమోదు కావడం జరగడం చేత ప్రభుత్వం ఆదేశానుసారము తనిఖీలు నిర్వహించడం జరిగినది అయితే ఏప్రిల్ మరియు మే మాసంలో కొనుగోలు లేకపోవడంతో ఏపీఎ ఐఎంస్ యాప్ ద్వారా జూన్ మాసంలో కొనుగోలు చేయడం ద్వారా ఈ కొనుగోలు జరిగినట్లుగా తెలిసిందన్నారు అదేవిదంగా రైతులకు అమ్మిన సరుకును రైతులకు ఫోన్ చేసి వారికి ముట్టిందా లేదా అన్న విషయాన్ని ఆరా తీశారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అరుణలత మాట్లాడుతూ ఏపీ ఏఐఎంఎస్ ద్వారా నిర్దేశించిన ఎరువులను రైతులకు కచ్చితంగా ఇవ్వాలని మరియు అధిక ధరలకు అమ్మకూడదని హెచ్చరించారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

**బనగానపల్లె జులై 3నందిపత్రిక** దేవస్థానం ,నందవరంలిశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# దోమల నివారణతో డెంగ్యూ వ్యాధిని అరికడదాం

**బి వెంగయ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్**



**బద్వేల్ జులై 3 (నంది పత్రిక )** బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం భాగంగా తిరువెంగలాపురం సచివాలయం పరిధిలోని తిరువెంగల పురం నందు డెంగ్య మాసం సందర్భంగా డెంగ్యూ వ్యాధి యొక్క లక్షణాలు మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య వివరించడం అయినది. అదేవిధంగా విలేజి హెల్త్ క్లినిక్ నందు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారం, చంద్రన్న చికిత్స ప్రాముఖ్యతను ఆసుపత్రుల కాన్పులు, 108, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ గురించి జననీ సురక్ష యోజన పథకం గురించి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది ఈ కార్యక్రమమునకు హెల్త్ సూపర్వైజర్ సులోచన హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఏ ఎన్ యం వాణి శ్రీ విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిస్తా మహాలక్ష్మి ఆశలు పాళ్ళుగ్గొన్నారు.

# కుకీ దొంగలించాడంటూ.. ఉద్యోగి తొలగింపు

చాక్లెట్ కుకీ దొంగలించాడనే ఆరోపణలపై ప్రముఖ వాహన తయారీ సంస్థ ఫోర్డ్ రూ.1.9 కోట్ల జీతం తీసుకునే ఓ ఉద్యోగిని తొలగించింది. ఈ ఘటన అమెరికాలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కెంటకీలోని లూయిస్‌విల్లేలో ఉన్న ఫోర్డ్ ట్రక్ ఫ్యాక్టరీలో.. 60ఏళ్ల కర్ట్ క్రోమ్ 11 ఏళ్లుగా పని చేస్తున్నాడు. ఎంతో విధేయతగా సగటున వారానికి 60 గంటలు పనిచేసేవాడినని.. అయినప్పటికీ తప్పుడు ఆరోపణలతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను కంపెనీలో రూ. 1.9 కోట్లు సంపాదిస్తున్నానని.. గతేడాది ఆఫీస్ క్యాంటీన్‌లో సుమారు రూ. 1.14 లక్షలు ఖర్చు చేశానని తెలిపాడు. ఇటీవల కంపెనీలో ఉన్న సమయంలో షుగర్ లెవల్స్ పడిపోతున్నట్లు అనిపించడంతో ఓ చాక్లెట్ కుకీ కుకీని కొనుగోలు చేశానని పేర్కొన్నాడు.

# వైఎస్సార్‌సీపీ 'ఎస్ఐఆర్' ఫారాల పూరింపు ప్రక్రియకు ప్రజా జేజేలు!

**పర్యవేక్షించిన ఎంపీపీ లాలం రమేష్**



**వెలుగోడు జులై 03 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు వెలుగోడు పట్టణంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ఫారాల పూరింపు కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. స్థానిక లక్ష్మీ నగర్ పరిధిలోని 106, 107, 111 బూత్‌లలో మండల పరిషత్ అధ్యక్షుడు లాలం రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగింది.సహాయం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు: ఈ ఎస్ఐఆర్ ఫారాల పూరింపు ప్రక్రియలో నిరక్షరాస్యులకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి సహాయం అందించారు. ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఫారాలను పూర్తి చేయడంలో పూర్తి తోడ్పాటును అందించారు. పార్టీ అందిస్తున్న ఈ సేవలు మరియు నిరంతర సహాయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు అన్ని వేళలా అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకత్వానికి ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన జనంతో లక్ష్మీ నగర్ పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ లాలం రమేష్ స్వయంగా పర్యవేక్షించి, ప్రక్రియ సజావుగా సాగేలా చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్,పాపయ్య, వెంకటేశ్వర్లు, రఫీ,మండల ఉపాధ్యక్షులు మూర్తుజ వలి, ఇలియాస్ మరియు పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పీడీ యాక్టు కింద కునుకుంట్ల రమణ అరెస్టు



**బనగానపల్లె జులై 3నందిపత్రిక** అవుకు గ్రామానికి చెందిన కునుకుంట్ల రమణ అలియాస్ రామన్న (45) అనే కరుడు గట్టిన రౌడీ షీటర్ ను అరెస్టు చేసి అతని మీద పిడి యాక్ట్ కేసు నమోదు చేసినట్లు డోన్ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రౌడీ షీటర్ కునుకుంట్ల రమణ కేసు డైరీని వివరించారు.హత్యలు హత్యా యత్నాలు పోలీసులపై దాడులు దోపిడిలు దౌర్జన్యాలు భూకబ్జాలు వంటి పలు నేరాలలో రౌడీ షీటర్ రామన్న నిందితుడి గా ఉన్నట్లు,రామన్న తన వాహనానికి పోలీస్ స్టిక్కర్ తగిలించుకొని నేరాలకు పాల్పడ్డాడని తెలిపారు.. ఇతని పై అవుకు పీఎస్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ లలో 10 కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు తరచుగా నేరాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళన సృష్టిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ రామన్న పై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించనట్లు చేప్పారు. అతని కేసు డైరీ వివరిస్తూ ప్రజల్లో భయాందోళన సృష్టిస్తూ దాడులు దౌర్జన్యాలు చేస్తుండడం తో 2014 లో అవుకు పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ నం: 545 గా నమోదు చేసారని గత 14 ఏళ్ల గా రౌడీ షీటర్ రామన్న అవుకు పోలీస్ స్టేషన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో హత్యలు,హత్యా యత్నాలు పోలీసులపై దాడులు దోపిడి లు దౌర్జన్యాలు భూ కబ్జాలు వంటి పలు నేరాలలో నిందితుడిగా ఉంటూ తన వాహనానికి పోలీస్ స్టిక్కర్ తగిలించుకొని నేరాలకు పాల్పడినట్లు తెలియజేశారు.రామన్న పై అవుకు పీఎస్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ లలో పలు సెక్షన్లతో కూడిన 10 కేసులు నమోదు అయ్యాయని డిఎస్పి తెలియజేశారు.తరచుగా నేరాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళన సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తుండడం తో పిడి యాక్ట్ కేసు నమోదు చేసినట్లు డోన్ డిఎస్పి శ్రీనివాసులు వెల్లడించారు.దోపిడీ దందాలు దౌర్జన్యాలకు పాల్పడుతున్న మరి కొందరు సంఘ విద్రోహ శక్తులను గుర్తించడం జరిగిందని త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు ,చట్టాన్ని చేతి లోకి తీసుకొని ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ దౌర్జన్యాలు చేస్తే ఎంతటి వారైనా ఊచలు లెక్కించాల్సి వస్తుందని ఈ సందర్భంగా డిఎస్పి హెచ్చరించారు.

# ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయండి.

**సచివాలయాలను సందర్శించిన**

**తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి**

**ఆళ్లగడ్డ జులై 3 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆదేశించారు.శుక్రవారం నాడు పట్టణంలోని డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న కుబ్దావీధి సచివాలయం,దొమ్మర కాలనీ సచివాలయం,అహోబిలం రోడ్ సచివాలయాలను మున్సిపల్ కమీషనర్ పి కిషోర్ తో కలిసి ఆమె సందర్శించారు.డిజిటలైజేషన్ మెరుగుపరచడానికి బిఎల్ఓ లతో ఫారంల డిజిటలైజేషన్ సమీక్షించి బిఎల్ఓ యాప్ లో కొన్ని ఫారములను డిజిలైటైజేషన్ చేయడం జరిగింది. మీకు ఎన్యూమరేషన్ పారాలు ఇచ్చారా? అని అడిగి తెలుసుకున్నారు. మీకు అందిన పారాలను వీలైనంత త్వరగా పూర్తి సిబ్బందికి ఇచ్చి సహకరించాలని తెలిపారు. అలాగే ప్రజలకు ఓటర్ల సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సర్వే నిర్వహణ, ఫారాల పంపిణీ, ఓటర్ల నమోదు ప్రక్రియపై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి సచివాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం





### సమస్యల వేగవంతమైన పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

### ప్రజల వ్యయ, ప్రయాసలకు స్వస్తి పలుకుతున్న ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 3, నంది పత్రిక** ప్రజల సమస్యలను స్థానికంగానే స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న “ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు” కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలోని చిన్న అమిరం పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించగా, భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఎ.అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి తదితర అధికారులు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు, వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఒక్కో నియోజకవర్గంలో నాలుగు శుక్రవారాలు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా, తొలుత ఆచంట నియోజకవర్గంలో నాలుగు విడతల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండవ దశ భీమవరం నియోజకవర్గంలో తొలి విడత పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని జూన్ 12న భీమవరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని, రెండో విడత నేడు చిన్నఅమిరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూలై 10న వీరవాసరం మండలంలో మూడవ విడత పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడత నిర్వహించిన పీజిఆర్ఎస్ సమావేశంలో 113 అర్జీలను స్వీకరించడం జరిగిందని, ఈ రోజు స్వీకరించిన 34 దరఖాస్తులతో కలిపి మొత్తం 147 అర్జీలను స్వీకరించడం జరిగిందని, వీటిలో ఇప్పటి వరకు 86 అర్జీలను పరిష్కరించడం జరిగిందని, మిగతా దరఖాస్తులు వివిధ పరిష్కార దశల్లో ఉన్నాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా, ప్రభుత్వమే వారి వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని వివరించారు. అధికారులు ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని పూర్తిగా చదివి, నాణ్యమైన పరిష్కారం అందించాల్సిన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే దరఖాస్తులు చేసుకునే పరిస్థితి రాకుండా సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి తీసుకునే కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం కూడా ఒకటి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి అర్జీలు సమర్పించడం ప్రజలకు కొంత ప్రయాసతో కూడుకున్న విషయమని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలోనే పీజీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. జిల్లా స్థాయి అధికారులందరూ నియోజకవర్గానికి రావడం, స్థానిక అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల సమస్యల పరిష్కారం మరింత వేగవంతంగా, సులభంగా జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు అధికారులకు అభినందనలు తెలిపారు. నూటికి 70 – 80 శాతం పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరుకు, 30% దరఖాస్తులు భూతగాధాలు, వ్యక్తిగత సమస్యలు, కోర్టు పరిధిలో ఉన్నవి వస్తున్నాయని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ స్వయంగా వివిధ కౌంటర్ల వద్ద జరుగుతున్న అర్జీల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సావధానంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు కౌంటర్ల వద్దకు వచ్చినప్పుడు వారికి కూర్చునే సౌకర్యం కల్పించి, ప్రాధాన్యతతో సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది మాజీ సర్పంచ్ బుద్ధరాజు శ్రీనివాసరాజు, బిజెపి నాయకులు కోమటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### క్షేత్రస్థాయిలో ఇంటింటి తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

### నాలుగు రోజుల్లో ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశం





**భీమవరం బ్యూరో చీఫ్ జులై 3 నంది పత్రిక** స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాళ్ల మండలం పెద్దఅమీరం గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, పెండింగ్‌లో ఉన్న వివరాలు, ఎన్రోల్మెంట్ ఫారాల పంపిణీ, పూర్తయిన దరఖాస్తుల స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు నింపి ఇచ్చిన ఫారాలను ఆలస్యం చేయకుండా స్వీకరించి నాలుగు రోజుల్లోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని బీఎల్ఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఎన్రోల్మెంట్ ఫారాలు అందాయా, వాటిని పూర్తి చేసి తిరిగి సమర్పించారా అనే విషయాలను స్వయంగా తెలుసుకున్నారు. ఇంకా ఫారాలు సమర్పించని వారు వీలైనంత త్వరగా పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. 2004 సంవత్సరం తర్వాత జన్మించిన ఓటరు నమోదు దరఖాస్తుదారులు తప్పనిసరిగా తమ తల్లిదండ్రుల వివరాలను కూడా నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నిబంధనను ప్రతి దరఖాస్తుదారునికి వివరించి, సరైన సమాచారంతో ఫారాలు నింపేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను అధికారులు, సిబ్బంది అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్రోల్మెంట్ ఫారాల పంపిణీ 99.70 శాతం పూర్తయిందని, డిజిటలైజేషన్ ప్రక్రియ 44.48 శాతం పూర్తైందని వెల్లడించారు. మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని బీఎల్ఓలకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, తమ కుటుంబ సభ్యులు, పొరుగువారు, యువతకు కూడా ఓటరు నమోదుపై అవగాహన కల్పించి వారిని నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఎన్రోల్మెంట్ ఫారాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ, ఎటువంటి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల తహసీల్దార్ సుందర్ సింగ్, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..





కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లిలో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేపట్టనున్న భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలీప్యాడ్ వద్ద.. ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ జయంత్ ఆచార్య మొదలైన వాణిజ్య ప్రముఖులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో.. కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, వైఎస్ఆర్ కడప జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత, రాష్ట్ర విద్యుత్, సహజ ఇంధన శక్తి శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి...అంతేకాకుండా.. రాష్ట్ర పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా. యువరాజ్, జిల్లా కలెక్టర్

డా. శ్రీధర్ చెరుకూరి, డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, నాయకులు మాధవన్, భూపేష్ రెడ్డి, సంబందిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగత సుమాంజలులు తెలియజేసి ఆహ్వానం పలికారు.





## ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

అవిభక్త భారతదేశంలో తక్షశిల ఓ విశ్వవిద్యాలయం. ఆర్య చాణక్యుడు అక్కడ ఏర్పటు చేసిన విశ్విద్యాలయం అప్పట్లోనే ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. అయితే భారత్‌పై విదేశీ దండయాత్రల్లో దీనిని కూడా ధ్వంసం చేశారు. చివరు దేశ విభజనలో అది పాక్ భూభాగంలోకి వెళ్లింది. ఇప్పుడు అక్కడి పురావస్తు సంపద ప్రమాదంలో పడిందని యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్‌లోని ప్రాచీన పురావస్తు క్షేత్రం తక్షశిలలో ప్రభుత్వం చేపట్టిన సంరక్షణ పనులపై యునెస్కో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న ఈ చారిత్రక కట్టడాల్లో చేపట్టిన పనులు అసలు నిర్మాణాల ప్రామాణికత, చారిత్రక విలువను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది. ఈ మేరకు పనులను వెంటనే నిలిపివేయకపోతే తక్షశిలను 'వరల్డ్ హెరిటేజ్ ఇన్ డేంజర్' జాబితాలో చేర్చడంతో పాటు, అవసరమైతే ప్రపంచ వారసత్వ హోదానూ రద్దు చేస్తామని పాకిస్థాన్ అధికారులను హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండి జిల్లాలో ఉన్న తక్షశిల.. దక్షిణాసియాలోనే అత్యంత ప్రాచీన బౌద్ధ విద్యా కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మెసోలిథిక్ కాలానికి చెందిన గుహ, నాలుగు ప్రాచీన పట్టణాల అవశేషాలు, బౌద్ధ విహారాలు, మసీదు, మదరసా వంటి నిర్మాణాలతో ఈ ప్రాంతం విశేష చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉంది. భారత ఉపఖండంలోని పట్టణ నాగరికత అభివృద్ధికి తక్షశిల ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని యునెస్కో పేర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఓ సందర్శకుడు తక్షశిలలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ప్యారిస్‌లోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కార్యాలయానికి పంపించాడు. అసలు రాతి గోడలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం, పాత గోడల ఎత్తు పెంచడం వంటి చర్యలు చారిత్రక కట్టడాల ప్రామాణికతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో జూన్ 12న యునెస్కో ప్రతినిధులు, పాకిస్థాన్ పురావస్తు శాఖ, జాతీయ వారసత్వ మంత్రిత్వ శాఖ అధికారులు కలిసి తక్షశిల మ్యూజియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మొహ్రా మొరాడు, సిర్కాప్ ప్రాంతాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి సాంకేతిక పత్రాలను పంజాబ్ పురావస్తు శాఖ సమర్పించలేకపోయినట్లు సమాచారం.

## నేడు అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

అమెరికాకు 1776లో స్వాతంత్ర్యం లభించింది. మరి అంతకుముందు అది ఒకే దేశంగా ఉండేది కాదు! బ్రిటిష్ పాలనలోని 13 వలస రాజ్యాల సమాహారంగా ఉన్న ప్రాంతం తదుపరి ప్రత్యేక దేశంగా, అమెరికాగా అవతరించింది. 'ప్రాతినిధ్యం లేనిదే పన్ను లేదు' అనే నినాదంతో ఈ రాజ్యాలన్నీ బ్రిటిష్ పాలనకు ఎదురు తిరిగాయి. చివరకు 1776 జులై 4న పదమూడు వలస రాజ్యాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొని.. అన్నీ కలిసి అమెరికాగా అవతరించాయి. అమెరికాలో ప్రస్తుతమున్న రాష్ట్రాల సంఖ్య 50. కానీ స్వాతంత్ర్యం వచ్చేనాటికి అట్లాంటిక్ తీరంలోని 13 రాష్ట్రాలు మాత్రమే అందులో భాగంగా ఉండేవి. అనేక కొనుగోళ్లు, యుద్ధాలు, ఒప్పందాలతో మిగతా రాష్ట్రాలను వాషింగ్టన్ దక్కించుకుంది. 1803లో ఫ్రాన్స్ నుంచి లూసియానాను కొనుగోలు చేసింది. దాంతో దేశ భూభాగం దాదాపు రెట్టింపైంది. 1819లో స్పెయిన్ నుంచి ఫ్లోరిడా దక్కింది. టెక్సాస్ తొలుత స్వతంత్ర దేశంగా ఏర్పడి.. 1845లో అమెరికాలో విలీనమైంది.

# రైతులను తప్పుదోవ పట్టించే కుట్రలను ప్రజలు తిప్పికొడతారు

- జగన్ అబద్ధాలకు అంబాసిడర్... సాక్షి అసత్యాలకు వేదిక
- ఈ-పంట నమోదులో సాంకేతిక విప్లవం సాధించాం
- ప్రజలు అన్ని గమనిస్తున్నారు... కూటమి ప్రభుత్వంపై ఎంత విష ప్రచారం చేసినా నిజాలు దాచలేరు
- కూటమి విజయాలు చూసి జగన్ కు మతి పోయింది
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్, సాక్షి అబద్ధాలను గణాంకాలతో తిప్పికొట్టిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, బ్యూరో చీఫ్ జులై 3 నంది పత్రిక** ఈ-పంట నమోదుపై గొడ్డలి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జగన్, ఆయనకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సాక్షి పత్రిక చేస్తున్న అసత్య ప్రచారం పూర్తిగా నిరాధారమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అబద్ధాలకు అంబాసిడర్ జగన్ అయితే, వాటికి వేదిక సాక్షి పత్రిక అని ఆయన విమర్శించారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన పత్రిక, వాస్తవాలను కప్పిపుచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కానీ సాక్షి రాసే అసత్యాలను ప్రజలు గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ-పంట నమోదుపై జగన్ చేస్తున్న ఆరోపణలను గణాంకాలే తిప్పికొడుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఖరీఫ్-2024లో కేవలం 41.87 లక్షల మంది రైతుల 96.78 లక్షల ఎకరాలు మాత్రమే నమోదు కాగా, కూటమి ప్రభుత్వం ఖరీఫ్-2025లో 53.32 లక్షల మంది రైతుల 117.39 లక్షల ఎకరాలు నమోదు చేసి గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. అలాగే ల్యాండ్ పార్సిల్స్ నమోదు 106.38 లక్షల నుంచి 198.93 లక్షలకు పెరిగిందని, రబీ 2025-26లో 99.7 శాతం ఈ-పంట నమోదు పూర్తి చేశామని తెలిపారు. ఖరీఫ్-2026లో ఞ్ఞూ×మీ 2.0ద్వారా అత్యాధునిక సాంకేతికతతో డిజిటల్ పంట నమోదు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. జియో-రెఫరెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), ఉపగ్రహ సాంకేతికత, మూడు దశల ఎస్ ఎమ్ ఎస్ సమాచారం, రైతులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం, గ్రీవెన్స్ వ్యవస్థ వంటి అనేక పారదర్శక విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఖరీఫ్-2026లో ఇంతవరకు 11.75 లక్షల ఎకరాలలో సాగు అయినప్పటికీ, ఈ-పంట నిబంధనల ప్రకారం 30 రోజుల వయసు దాటిన పంటలనే నమోదు చేయవలసి వుంటుంది. ఇంతవరకు 1,62,396 మంది రైతులకు సంబంధించిన 4,03,150 ఎకరాలను ఈ-పంట నమోదు పూర్తి చేశామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా సేకరించిన పంట విస్తీర్ణ వివరాలు అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నందున, పంటల విస్తీర్ణ ఉత్పత్తి, ఉత్పాదకత అంచనాల కోసం కేంద్ర ప్రభుత్వ గణాంక వ్యవస్థ వాటిని వినియోగించడం ఒక విశిష్టమైన గుర్తింపుగా నిలిచిందన్నారు. రైతులకు సబ్సిడీలు, బీమా, పెట్టుబడి సాయం వంటి పథకాలు వేగంగా, పారదర్శకంగా అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వివరించారు. వాస్తవాలతో సమాధానం చెప్పలేక అబద్ధాల ప్రచారం చేయడం జగన్‌కు అలవాటైందని, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను వెంటనే మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రచారాలతో కాదు...పనితీరుతోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని స్పష్టం చేశారు.గత రెండేళ్లుగా కొబ్బరి రైతులకు మంచి ధరలు లభిస్తున్నాయని, 2024-25లో బంతి కొబ్బరి వెయ్యి కాయలకు రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకు, కోప్రా రూ.15,500 నుంచి రూ.19,500 వరకు ధర లభించిందన్నారు. 2025-26లో బంతి కొబ్బరి రూ.18 వేల నుంచి రూ.27 వేల వరకు, కోప్రా రూ.17 వేల నుంచి రూ.28,500 వరకు విక్రయమై రైతులకు మంచి ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కొన్ని మార్కెట్ పరిస్థితుల వల్ల స్వల్ప ఒడిదుడుకులు ఎదురైనా, ప్రస్తుతం మార్కెట్ మళ్లీ పుంజుకుని బంతి కొబ్బరి వెయ్యి కాయలకు రూ.14 వేల నుంచి రూ.18 వేల వరకు, కోప్రా రూ.15 వేల నుంచి రూ.24 వేల వరకు ధరలు లభిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో నీ సొంత పత్రికలో "కొబ్బరి ధరలు లేవు" అంటూ తప్పుడు కథనాలు ప్రచారం చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి జగన్? మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపించి కొబ్బరి ధరలు పడిపోయేలా చేయడమే నీ కుట్రనా? ప్రస్తుతం రైతులకు వస్తున్న మంచి ధరలను దెబ్బతీసి, వ్యాపారులు తక్కువ ధరలకు కొబ్బరి కొనుగోలు చేసేలా చేయడానికే ఈ తప్పుడు ప్రచారమా? రైతుల్లో భయాందోళనలు సృష్టించి, మార్కెట్‌లో గందరగోళం నెలకొల్పి రైతుల పొట్ట కొట్టడమే నీ లక్ష్యమా? రాష్ట్రంలో రైతులకు మేలు జరుగుతుంటే అది చూడలేక, నీ రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల జీవితాలతో కూడా చెలగాటమాడుతున్నావా? మార్కెట్ కోలుకుని రైతులకు ఊరటనిస్తున్న సమయంలో ఇలాంటి నిరాధార కథనాలు ప్రచురించడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు. రైతులకు వాస్తవాలు తెలియజేయాల్సిన పత్రికను రాజకీయ కుట్రలకు వేదికగా మార్చవద్దని, తప్పుడు ప్రచారాలతో మార్కెట్‌ను ప్రభావితం చేసే ప్రయత్నాలు వెంటనే మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



## నూతన జిల్లాల విభజన, ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపులో

# ఉద్యోగులందరికీ సమన్యాయం చేస్తాము



జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జులై 3 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో శుక్రవారం జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల విడుదల చేసిన రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు, నూతన జిల్లాల వారీగా ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియపై నిశితంగా పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా అమలులోకి వచ్చిన రాష్ట్రపతిఉత్తర్వులు - 2025 మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను వివిధ జిల్లాలు, జోన్లు, మల్టీ-జోన్ కేడర్లలో సర్దుబాటు చేసే అంశంపై ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాత 13 జిల్లాల స్థానంలో 26 కొత్త జిల్లాలు, అలాగే 3 జోన్ల స్థానంలో కొత్తగా 6 జోన్లు ఏర్పడిన నేపథ్యంలో, ఉద్యోగులు తమకు నచ్చిన జిల్లా, జోన్‌ను ఎంచుకోవడానికి 'ఆప్షన్ ఇచ్చే అవకాశం పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని, జిల్లాల విభజన, కేటాయింపుల వల్ల ఏ ఒక్క ఉద్యోగి నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలలో, సీనియార్టీ విషయంలో తమకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా విభజన జరిగేలా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులను జోనల్ పోస్టుగా చూపించడం వలన తమకు ప్రమోషన్లలో మేలు జరుగుతుందని అన్నారు. ఎంఈఓ 2 పోస్టులు కూడా జోనల్ పోస్టుగా ప్రకటించాలని అన్నారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తమ సమస్యలను వినతి రూపంలో జిల్లా కలెక్టర్ వారికి సమర్పించారు. ఏపీఎస్ఆర్టీసీ సంఘ నాయకులు తమ సంస్థ భారీగా ఉన్నందున ఉద్యోగులు ఆరోగ్య పరిస్థితి బాగోలేనప్పుడు వైద్య సౌకర్యార్థం అందేలా చూడాలని తెలియజేశారు. కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీ సమయంలో వేరే జిల్లాకు వెళ్లవలసి వస్తే అక్కడ మున్సిపాలిటీలు అవకాశం లేదని అందువలన తాము నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. కార్పొరేషన్ లో పనిచేసే ఉపాధ్యాయులు వేరే మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ వంటి విభాగాలకు వెళ్లే విధంగా వెసులుబాటు కల్పించాలని అన్నారు. భార్యాభర్తలు ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఒకే జిల్లాలో ఉండేలా ఆప్షన్ స్వీకరించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో యు టి యఫ్, ఏపీ డబ్ల్యూ జే యు, ఇతర గుర్తింపు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల సంఘాల నాయకులు అందించిన వినతి పత్రాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్ఓ పి. ప్రభాకర్, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాలు, యుటిఎఫ్, ఏపీడబ్ల్యుజే, ఏపీ జేఏసీ, ఎస్ టి యు, ఏపీఎస్ఆర్టీసీ, ఏపీ పంచాయతీ సెక్రెటరీ, ట్రెజరీ రెవెన్యూ, ఉపాధ్యాయ, సర్వే, కమర్షియల్ టాక్స్ తదితర ఉద్యోగ సంఘాల కు చెందిన 14 సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# పశ్చిమాసియా సంక్షోభంలో రహస్యాలు

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది న్యూయార్క్ టైమ్స్'ఈ రక్షణ రహస్యాలను బహిర్గతం చేసింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీని ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమార్చిన తర్వాత, ఇరాన్ ఉన్నత స్థాయి నాయకత్వాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని ఇజ్రాయెల్ వ్యూహం రచించింది. అయితే, ఏప్రిల్ 8న జరిగిన మొదటి తాత్కాలిక కాల్పుల విరమణ తర్వాత అమెరికాతో అణు, శాంతి చర్చలు జరపడానికి ఇరాన్ తరఫున అరాగ్చీ, గాలిబాఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇది ఇజ్రాయెల్‌కు ససేమిరా ఇష్టం లేదు.

న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 12న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌తో చర్చలు ముగించుకుని తిరిగి ఇరాన్‌కు విమానంలో ప్రయాణమయ్యారు. గాలిబాఫ్ ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేయడానికి ఇజ్రాయెల్‌కు చెందిన రెండు ఫైటర్ జెట్స్ ఇరాక్ మీదుగా ఇరాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించాయి. ఈ నిఘా సమాచారాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ ముందే గుర్తించి, ప్రాంతీయ దేశాల (పాకిస్థాన్, ఖతార్) మధ్యవర్తుల ద్వారా ఇరాన్ ప్రభుత్వానికి అత్యవసర హెచ్చరికలు పంపింది. సమాచారం అందిన వెంటనే ఇరాన్ రక్షణ దళాలు గాలిబాఫ్ విమానాన్ని టెహ్రాన్‌కు వెళ్లకుండా దారి మళ్లించి, ఈశాన్య ప్రాంతంలోని 'మషద్' నగరంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించాయి. ఆ తర్వాత గాలిబాఫ్ రోడ్డు మార్గంలో సురక్షితంగా టెహ్రాన్ చేరుకున్నారు. ఇరాన్‌తో శాంతి చర్చలు జరుపుతున్న సమయంలో ఆ దేశ ప్రధాన దౌత్యవేత్తలను ఇజ్రాయెల్ హతమరిస్తే, చర్చలు పూర్తిగా దారి తప్పి, అమెరికా కూడా నేరుగా ఇరాన్‌తో పెద్ద ఎత్తున యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని వాషింగ్టన్ భయపడింది. 'వారినీ చంపేస్తే ఇక మనం శాంతి చర్చలు జరపటానికి ఇరాన్‌లో ఒక్క నేత కూడా మిగలడు' అని పాకిస్థాన్ దౌత్యవేత్తలు కూడా అమెరికాకు స్పష్టం చేశారు. దీంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌ను వెనక్కి తగ్గాలని ఆదేశించిందని కూడా సదరు నివేదిక వెల్లడించింది.

## జులై 8 నాటికి ప్రత్యేక సంక్షిప్త సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలి

**తప్పులు లేని, పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకే ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




**భీమవరం బ్యూరో చీఫ్ జులై 3 నంది పత్రిక** ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను జులై 8వ తేదీ నాటికి వంద శాతం పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేని, ఖచ్చితమైన, పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించడమే ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌వోలు), సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్‌వోలు), తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. మండలాలు, పురపాలక సంస్థల వారీగా నమోదైన పురోగతి, డిజిటలైజేషన్ శాతం, పెండింగ్ పనులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరిస్తూ ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రోజు నిర్దేశించిన డిజిటలైజేషన్ లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ రూపొందించి, ఎక్కడా ఆలస్యం జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రాబోయే నాలుగు రోజులు అత్యంత కీలకమైనవని పేర్కొంటూ, మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి బూత్‌లో పురోగతిని రోజువారీగా సమీక్షించాలని సూచించారు. లక్ష్యసాధనలో వెనుకబడిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మార్గనిర్దేశం చేసి పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించుకుని, వాటిని ఆలస్యం చేయకుండా సేకరించి వెంటనే డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందుతున్న యువత ఎక్కువగా మీ సేవ కేంద్రాలను ఆశ్రయిస్తున్నందున, ప్రతి మీ సేవ కేంద్రం వద్ద ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించిన పోస్టర్లు ఏర్పాటు చేసి ఓటరు నమోదు ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా తమ అధికారిక గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) ధరించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల ప్రజల్లో విశ్వాసం పెరగడంతో పాటు అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమానికి మరింత పారదర్శకత, విశ్వసనీయత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, స్వచ్ఛమైన, ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు ప్రజలు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్‌డీవోలు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది. గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి.

# ప్రముఖ సంస్థలతో ఉక్కు రాష్ట్రంగా ఏపీ







పరిశ్రమలు, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో రాయలసీమకు నవశకం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం సహా, ఆర్సెల్లార్ మిట్టల్, వైజాగ్ స్టీల్‌తో ఆంధ్రప్రదేశ్ ఉక్కు రాష్ట్రంగా మారుతుందని ఆయన అన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపు రాళ్ల పల్లిలో జిందాల్ సౌత్ వెస్ట్ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. జేఎస్‌డబ్ల్యూ చైర్మన్, సీఎండీ సజ్జన్ జిందాల్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మలతో కలిసి సీఎం ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టారు. రాయల సీమ స్టీల్ ప్లాంట్‌తో పాటు అనుబంధంగా నిర్మిస్తున్న జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు పనులూ సీఎం ప్రారంభించారు. ఏడాదికి 2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో రూ.16,350 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కానుంది. ఉక్కు ఉత్పత్తి, సోలార్ ప్రాజెక్టు ద్వారా 2,700 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 3,850 మెగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి చేసేలా నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు చేపట్టనున్నారు. రూ.20,350 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. జమ్మలమడుగు నుంచి విజయనగరం జిల్లాలోని జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కును కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. విజయనగరం జిల్లాలో 1,166 ఎకరాల్లో అత్యాధునిక పారిశ్రామిక పార్కును జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.531 కోట్లను జిందాల్ సంస్థ పెట్టుబడిగా పెట్టనుంది. ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

**దశాబ్దల నిరీక్షణ నిజమైంది** రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల్ని ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సీఎం మాట్లాడుతూ..“రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం గురించి దశాబ్ద కాలం పాటు ఎదురు చూశాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ హామీ నెరవేరింది. రాయలసీమ అంటే ఇప్పుడు హార్టికల్చర్, అరుదైన ఖనిజాలు, స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్– రాయల్ ఎన్ ఫీల్డ్. కియాకార్లు, హీరో బైక్స్ , డ్రోన్లు, ఫైటర్ జెట్లు, ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఎనర్జీ. సీమ ఇకపై ఏమాత్రం కరువు నేల కాదు, జలకళ ఉట్టిపడే పచ్చని ప్రాంతం. పరిశ్రమలు, రాయలసీమ స్టీల్ ప్లాంట్‌తో ఓ నవ శకం మొదలైంది. విభజన తర్వాత ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, అనుమానాలు దాటుకుని రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాం. గత పాలకులు మోసపూరితంగా శంకుస్థాపనలు చేశారు. 2019లో ఓసారి, 2023లో మరోమారు శంకుస్థాపన, భూమి పూజలు చేశారు. ఐదేళ్ల కాలంలో శంకుస్థాపనలు తప్ప ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టాం. పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో ఉక్కు ఉత్పత్తి చేస్తారు. విశాఖ ఉక్కు సంక్షోభంలో ఉన్నప్పుడు కేంద్రంతో మాట్లాడి రూ.11,440 కోట్ల ఆర్థిక సాయంతో ఆదుకున్నాం. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. జేఎస్‌డబ్ల్యూ బళ్లారి ప్లాంట్ కంటే అధిక సామర్థ్యంతో రాయలసీమ ప్లాంట్‌ను తీర్చిదిద్దాలి. గండికోట నుంచి 15 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేసి 2 టీఎంసీల నీటిని స్టీల్ ప్లాంట్ కు సరఫరా చేస్తాం. రాయలసీమ ప్రాంతంలో ఉన్న అత్యంత నాణ్యమైన ముడి ఇనుము ఖనిజాన్ని కూడా ప్లాంట్ కు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం “అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**గత పాలనలో రాయలసీమ నష్టపోయింది** రాయలసీమ ఎవరి వల్ల నష్ట పోయిందో ప్రజలు గుర్తించాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. “దేశవ్యాప్తంగా పోటీ ఉన్నా 2017లో అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకువచ్చాం. 536 ఎకరాలను కేటాయించి, నీళ్లు ఇచ్చి ఉత్పత్తికి అన్ని విధాలా సహకరించాం. మేం తెచ్చిన కియా కంపెనీ 19 లక్షల కార్లు ఉత్పత్తి చేసింది. ఇందులో 3 లక్షల కార్లు 90 దేశాలకు పైగా ఎగుమతి అయ్యాయి. కియాతో అనంతపురం దశదిశా మారింది. గతంలో కొందరు స్వార్థపరులు కేవలం సొంత ప్రయోజనాల కోసమే పనిచేసి అక్రమాలు చేశారు. 2007లో 14 వేల ఎకరాలను బ్రహ్మణీ స్టీల్స్ కు భూములు ఇచ్చి భ్రమలు కల్పించారు. ఎయిర్ పోర్టు కడతామని అన్నారు. ఇప్పటి వరకూ అతీగతి లేదు. క్యాప్టివ్ మైనింగ్ అని చెప్పి ఓబుళాపురం గనుల నుంచి దోపిడీ చేశారు. ముడి ఇనుము ఖనిజాన్ని విదేశాలకు స్మగ్లింగ్ చేశారు. అసలు ప్లాంటే పెట్టలేదు. దేశానికి ఉపయోగపడాల్సిన సంపద విదేశాలకు తరలిపోయింది. తప్పు చేసిన వ్యక్తులు జైలుకు వెళ్లారు. ఈ ఒక్క ఉదాహరణతోనే ఎవరిది విశ్వసనీయతో, ఎవరు మోసగాళ్లో అర్థం అవుతుంది. రాయలసీమ సంపద ఈ ప్రాంత అభివృద్ధికే ఉపయోగపడాలి. ఇక్కడి ముడి ఇనుముతో ఇక్కడే ఉక్కు తయారు కావాలి. రాష్ట్రానికి చెందిన యువత ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కడప జిల్లాకు, రాయలసీమకు ఏమీ చేయలేదు.“ అని సీఎం అన్నారు.

**విశ్వసనీయత లేని పార్టీకి విలువెక్కడ** ‘గత పాలకులు రాయలసీమలో ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేక పోయారు. గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరలోనే ఇస్తాం. సాగునీరు, తాగునీటి అవసరాలు తీరుస్తాం. అవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులలో చీని తోటలు కాపాడాం. ఎర్రబెల్లి చెరువుకు నీళ్లు ఇచ్చి రైతుల కష్టాలు తీర్చాం. సీమలో స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్సు, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయి. స్పేస్ సిటీలో, డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు జేఎస్‌డబ్ల్యూ ముందుకు వచ్చింది. నమ్మకంతో, విశ్వాసంతో పాలన అందిస్తున్నాం కాబట్టే పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానంతో ఆటలు ఆడుకోవద్దని చెబుతున్నాను. గత పాలనలో మన రాజధాని ఏమిటో ఎక్కడుందో కూడా చెప్పలేని పరిస్థితి. వారికి విశ్వసనీయతే లేదు. నిన్న మావిగన్ అన్నారు. నేడు విజయవాడ అంటున్నారు. మతిస్థిమితం లేని వ్యక్తులు రాజకీయం చేస్తున్నారు. మూడు ముక్కల ఆటతో రాష్ట్రాన్ని, ప్రజల్ని తీవ్రంగా నష్ట పరిచారు. ప్రజలంతా కాలరెత్తుకుని చెప్పుకునేలా అమరావతిని అభివృద్ధి చేస్తాం. హింస, నేరాలతో కాదు.. ప్రజల కోసం బాధ్యతగా రాజకీయాలు చేయాలి. విజయవాడ యువకుడి అదృశ్యం ఘటనను కూడా రాజకీయం చేసేలా వైసీపీ వ్యవహరిస్తోంది. పోలీసులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉన్నారు. విధ్వంసమే గొడ్డలి పార్టీకి అజెండా. గంజాయి బ్యాచ్ విషయంలో కఠినంగా ఉండాలని ఆదేశించాను. మా హయాంలో శాంతిభద్రతలకే పెద్ద పీట. అలాగే, హార్టీకల్చర్ సాగుతో లింగాల మండలంలో రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం వస్తోంది. ఆగస్టు 15 నాటికి గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌కు మదనపల్లిలో శంకుస్థాపన చేస్తాం. రాయలసీమ హార్టీకల్చర్ హబ్ కోసం పూర్వోదయ పథకం కింద రూ.40 వేల కోట్లు వ్యయం చేస్తాం. ప్రైవేటు రంగం నుంచి మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. అమెరికాలో ఉన్న గ్రాండ్ కాన్యాన్‌కు ధీటుగా మన గండికోటను అభివృద్ధి చేస్తాం.’ అని సీఎం వ్యాఖ్యానించారు.

విజనరీ నేతతో పనిచేయటం గౌరవం– సజ్జన్ జిందాల్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకులు దేశంలో చాలా అరుదుగా ఉన్నారని జిందాల్ సౌత్ వెస్ట్ లిమిటెడ్ చైర్మన్, సీఎండీ సజ్జన్ జిందాల్ అన్నారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్, నియో ఎనర్జీ ప్లాంట్, విజయనగరం పారిశ్రామిక పార్కు పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే 25 ఏళ్లలో చేయాల్సిన పనుల గురించి చంద్రబాబు ముందుచూపుతో ఆలోచన చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి కోసం నిత్యం పనిచేసే చంద్రబాబు లాంటి నేతలతో కలిసి పనిచేయటం పారిశ్రామిక వేత్తగా తనకు గౌరవమని ఆయన వ్యాఖ్యానించారు. ఏడాదికి 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నిర్మితం అవుతున్న రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను మరింతగా విస్తరిస్తామని తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో స్థానిక యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ తరపున దాదాపు రూ.50 వేల కోట్ల మేర ఏపీలో పెట్టుబడులు పెడతామని.. ఈ పెట్టుబడులతో 50 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.

అంతకుముందు స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను, మినియేచర్ మోడళ్లను ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు గురించి సజ్జన్ జిందాల్ సీఎంకు వివరించారు. దీని సమీపంలో పర్యాటక రిసార్టును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ ప్లాంట్ లో తమ సంస్థ రూపొందించిన డిఫెన్స్ డ్రోన్ షీల్డ్ ఏఐ గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి తిరుపతి స్పేస్ సిటీ సహా కర్నూలు డ్రోన్ సిటీలో వసతులను వినియోగించుకోవాలని కోరారు. ప్రకృతి విపత్తులు, డిఫెన్స్ అవసరాల కోసం వినియోగించే ప్రత్యేక వాహనాన్ని జిందాల్‌తో కలిసి సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.






















printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com